జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 19 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 314 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:15 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి రద్దు చేస్తున్నాం

### ఈయూ ఉపాధ్యక్షుడు సీగ్‌ఫ్రైడ్ మురేసన్ వెల్లడి

గ్రీన్‌లాండ్ విషయంలో తమను వ్యతిరేకిస్తున్న 8 ఐరోపా దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

మిగతా1 2లో..

## గాజా శాంతి మండలిలోకి భారత్‌కు ట్రంప్ ఆహ్వానం

గాజా పునర్నిర్మాణం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేసిన శాంతి మండలిలో భాగస్వామి కావాలని భారత్‌కు ఆహ్వానం అందింది. ఇందులో ఇప్పటికే ఇండో-అమెరికన్, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు అజయ్ బంగాకు చోటు లభించింది. మరోవైపు ఇందులో

మిగతా 2లో..




# దండుకడదాం

- బ్రిటిషర్ల ఆలోచనతోనే బీజేపీ ముందుకు
- రాజ్యాంగాన్ని చెరబట్టేందుకు బీజేపీ కుట్రలు
- శాశ్వతంగా అధికారంలో ఉండేందుకు కుట్రలు
- మోదీకి వ్యతిరేకంగా కాంగ్రెస్, సీపీఐ దండుకట్టాలి
- సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో రేవంత్ రెడ్డి పిలుపు
- ఘనంగా ప్రారంభమైన సిపిఐశతాబ్ది ఉత్సవాలు

దేశంలో బీజేపీ, ప్రధాని మోదీ వ్యతిరేకంగా సీపీఐ, కాంగ్రెస్ దండుకట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని చెర పట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని.. బ్రిటిష్ జనతా పార్టీగా బీజేపీని వర్ణించారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో కీలక ప్రసంగం చేశారు. 'బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ. కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి ఉపాధి హామీ పథకం తెస్తే బీజేపీ ప్రభుత్వం దానిని రద్దు చేసింది. ఉపాధి హామీ రద్దుతో అగ్గువకో సగ్గువకో అదానీ అంబానీలకు కూలీలు దొరికే పరిస్థితి. బ్రిటీషర్లకు వ్యతిరేకంగా నాడు పోరాటం చేశాం. పేదల హక్కులు కొల్లగొట్టడానికి, రాజ్యాంగం మార్చడానికి 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు.

మిగతా 12లో..



# ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలు

- పురపోరుకు తెలంగాణ కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్
- హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ఫేజ్ 2కు భూ సేకరణ
- 2787 కోట్ల రూపాయలతో ప్రాజెక్టు నిర్మాణం
- మేడారం ఆలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- ములుగు మండలం కోసం ప్రత్యేక లిఫ్ట్ ఏర్పాటు
- 15, 20 వేల ఎకరాలకు నీళ్ళు అందించేలా ప్రాజెక్టు
- 11 వేల కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం
- మహాత్మగాంధీ వర్సిటీలో కొత్త కోర్సులకు నిర్ణయం
- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలకు ఆమోదం
- చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్ బయట కేబినెట్

వీలైనంత త్వరగా ఎన్నికలు మున్సిపల్ జరపాలని క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదించిందని పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు రానున్నాయని, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటు చేస్తామని, టెంపుల్ సర్క్యూట్ ఏర్పాటుకు ఫిబ్రవరి 15లోపు కన్సల్టెన్సీ నివేదిక ఇస్తుందని తెలిపారు. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి కేబినెట్ సమావేశంలో చర్చించామన్న మంత్రి మెట్రో ఫేస్-2 ఏ, బి దశలకు సంబంధించి భూసేకరణకు రూ.2,787 కోట్లు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.మేడారంలోని హరిత హొటల్‌లో

మిగతా 2లో..

## విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

# సీఎం రేవంత్ రెడ్డి



- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
- ఖమ్మం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు

మిగతా 12లో..

## మంత్రులను బద్నాం చేయొద్దు

- నాతో వివరణ తీసుకుని రాయండి
- మీడియాకు రేవంత్ రెడ్డి సూచన
- సింగరేణి టెండర్లలో అవకతవకలు!..
- కథనాలపై స్పందించిన ముఖ్యమంత్రి
- నేను గాలికి వచ్చిన వాడ్ని కాదు..
- ఆరోపణపై నేరుగా తెల్చుకుంటా
- మీడియా కథనాలపై భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లా నుండే తన రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. రాష్ట్ర మంత్రులపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, వారిపై కథనాలు రాసే ముందు తనతో వివరణ తీసుకోవాలని సూచించారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి సుమారు రూ. 362 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జిల్లాలోని ఏదులాపురంలో జేఎన్‌టీయూ కాలేజీతో పాటు లపు అభివృద్ధి పనులు, 100 పడకల ఆసుపత్రికి

మిగతా 2లో..

# ముఖ్యమంత్రివా?

- ముఠా నాయకుడివా?
- మతిభ్రమించిన రేవంత్ రెడ్డి..
- రేవంత్ సీఎం కావడం సిగ్గుచేటు
- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం



శాంతిభద్రతలను కాపాడాల్సిన రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి, అసాంఘిక చర్యలను, నేరాలను ప్రోత్సహించేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం కనీసం సిగ్గుచేటు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ప్రకటించారు. రేవంత్ రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని ఇవాల్టి సభ సాక్షిగా తేలిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా తెలుగుదేశం పార్టీ పాట పాడడం వెనుక ఉన్న అసలు కుట్ర ఇవాళ తెలంగాణ సమాజానికి అర్థమైందని చెప్పారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను

మిగతా 12లో..

## రేవంత్ రెడ్డిది ద్రోహి చరిత్ర

- రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెట్టాడు
- తెలంగాణలో రేవంత్ రెడ్డి అరాచక రాజ్యాంగం
- రేవంత్ రెడ్డి దాడులను ప్రోత్సహిస్తున్నారు
- డీజీపీ ఎందుకు మౌనం వహించారు
- సిఎంపై తీవ్రంగా మండిపడ్డ హరీష్ రావు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మంలో చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభా పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానమంతా ద్రోహాల పుట్ట అని, అడుగడుగునా వెన్నుపోట్లు

మిగతా 12లో..

## రద్దీగా మారిన జాతీయ రహదారి..

- సొంతూళ్ళ నుండి హైదరాబాద్ కు తిరుగు బాట
- పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు



సంక్రాంతి పండగ ముగియడంతో పల్లెలకు వెళ్ళిన ప్రజలు మళ్ళీ హైదరాబాద్ తిరుగు బాట పట్టారు. రిటర్న్ జర్నీతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి రద్దీగా మారింది. దీంతో రిటర్న్ జర్నీలో ప్రజలు నరకయాతన చూస్తున్నారు. ఈ రోజు పుష్య బహుళ అమావాస్య అంతేకాదు సంక్రాంతి పండగ తర్వాత మాఘమాసం ముందు వచ్చే మౌనీ అమావాస్య కావడంతో చాలా మంది నిన్న సాయంత్రమే సొంతూళ్ల నుంచి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణమయ్యారు. ఆదివారం మౌనీ అమావాస్య మంచిది కాకపోవడంతో అందరు నిన్ననే పోలోమంటూ బయలు దేరడంతో ఒక్కసారిగా జాతీయ రహదారి కిక్కిరిసి పోయింది. ఉమ్మడి కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖ, గుంటూరు, ఒంగోలు నెల్లూరు నుంచి వచ్చే వాహనదారులు హైదరాబాద్ హై వే పైకి రావడంతో రద్దీ ఎక్కువైంది. రద్దీ ఏ మేరకు పెరిగిందంటే

మిగతా 2లో..

## మళ్లీ తెరపైకి సీఎం మార్పు ప్రస్తావన

### రసవత్తరంగా కర్ణాటక రాజకీయాలు

కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరంలో పాల్గొనాల్సిన ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తన పర్యటనను అకస్మికంగా

మిగతా 12లో..

## సుపరిపాలనకు ఎన్టీఆర్ సరైన నిర్వచనం

### ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలుగుజాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు ఎన్టీఆర్ తీసుకెళ్లారని చంద్రబాబు పేర్కొన్నారు. సుపరిపాలనకు సరైన నిర్వచనం చెప్పిన

మిగతా 12లో..

## మెట్రో రైళ్ల కొనుగోలుపై హెచ్‌ఎంఆర్‌ఎల్ దృష్టి

### కొత్తగా ఆరు కోచ్‌ల మెట్రోకు ప్రతిపాదనలు

### ప్రభుత్వం నుంచి అనుమతులే తరువాయి



మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియ ఓవైపు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే మరోవైపు ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు మెట్రో రైళ్ల కొనుగోలుపై హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) దృష్టి సారించింది. 10 రైళ్లను కొనాలని ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ప్రస్తుతం మూడు కోచ్‌ల రైళ్లు ఉన్నాయి. కొత్తగా కొనాలని ప్రతిపాదించినవి ఆరు కోచ్‌లవని అధికారులు

మిగతా 12లో..

# సంపాదకీయం

## సమాఖ్య వ్యవస్థ పురోగతిపై దాడి

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘూ చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్జడెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

# రద్దీగా మారిన జాతీయ రహదారి..

మొదటిపేజీ తరువాయి..

గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం రింగు రోడ్ జంక్షన్ వరకూ దూరం ఉన్న 5 కిలోమీటర్లు ప్రయాణానికి గంటన్నర పడుతోంది. అటు చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి.



వాహనాలకు స్పెషల్ ట్యాగ్స్ ఉన్నా.. వాహనాలు ఒక్కొక్కటిగా నెమ్మడిగా కదులుతున్నాయి. మొత్తంగా పంతంగి టోల్ ప్లాజా ఇపుడు జాతరను తలపిస్తోంది. మొత్తంగా కొన్ని గంటలు పట్టే సమయం కూడా వాహనాల రద్దీ నేపథ్యంలో మూడు నాలుగు గంటలు ఆలస్యమవుతుంది. మొత్తంగా ఈ రోజు కాకుండా రేపు కూడా జాతీయ రహదారిపై రద్దీ ఉండే అవకాశాలు లేకపోలేదు. దీంతో ప్రజలు రోడ్డుపైనే నరక యాతన అనుభవిస్తున్నారు.

# ఫిబ్రవరి రెండో వారంలో మున్సిపల్ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమైన తెలంగాణ మంత్రివర్గ సమావేశం, సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగింది. హైదరాబాద్ బయట కేబినెట్ సమావేశం జరగడం చరిత్రలో ఇది మొట్టమొదటిసారి. మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క-సారలమ్మ సన్నిధిలో కేబినెట్ సమావేశం నిర్వహించాలని రేవంత్ రెడ్డి నిర్ణయించిన సంగతి తెలిసిందే. కేబినెట్ భేటీకి ముందు సీఎం, మంత్రులు మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్‌లో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. మహాజాతర భద్రతా ఏర్పాట్ల గురించి పోలీసులను వివరాలు తెలుసుకున్నారు. సీసీ కెమెరాలు, ఏఐ టెక్నాలజీని వినియోగించడం వాటి పనితీరును ఉన్నతాధికారులు సీఎంకి వివరించారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 27వ కేబినెట్ సమావేశాన్ని గిరిజనుల ఆరాధ్య దైవం సమ్మక్క సారక్క సన్నిధి మేడారంలో నిర్వహించుకోవంపై తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన 14 ప్రాంతాలలో, అది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలలో ప్రభుత్వ భూములు కేటాయిస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదించినట్లు తెలిపారు. నల్గొండలో కట్టే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కావొచ్చు. మహబూబ్ నగర్ లో కట్టే మరో కార్పొరేట్ ఆఫీసుకు స్థలాలు కేటాయించినట్లు చెప్పారు.116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు, 2996 వార్డులు, డివిజన్ల టైం పూర్తయింది. కనుక సాధ్యమైంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గోదావరి పుష్కరాలు 2027 జులై 27 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు నిర్వహించనున్నాం. ఇప్పటినుంచే మంచి ప్రణాళికతో పుష్కరాలు నిర్వహించాలని కేబినెట్ ఆమోదం తెలిపింది.బాసర నుంచి భద్రాచలం వరకు పురాతన ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ గా ఏర్పాటు చేసి ఎకో ఫారెస్ట్, ఎకో టూరిజం లాంటివి అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. టెంపుల్ సర్క్యూట్ కు ఓ కన్సల్టెన్సీని ఏర్పాటు చేసి వారు ఇచ్చే రిపోర్టులో కేబినెట్ సబ్ కమిటీ ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 1 ఎల్ అండ్ టీ నుంచి టేకోవర్ చేయడంపై చర్చించాం. ఫేజ్ 2ఏ, ఫేజ్ 2బీ హైదరాబాద్ మెట్రో భూ సేకరణ చేయాలని తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. 2787 కోట్ల రూపాయలు ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ లోని ట్రిపుల్ సీ నుంచి శిల్పా లే అవుట్ వరకు దాదాపు 9 కిలోమీటర్ల రోడ్డు హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించడానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆసియాలో అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క సారలమ్మ కొలువైన మేడారంను అభివృద్ధి చేసింది. ఆ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం రేవంత్ రెడ్డి జనవరి 19న ప్రారంభించనున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆధ్యాత్మికంగా ఇది గిరిజనులు, ఆదివాసీలకే కాదు.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆరాధ్యదైవంగా ఉంది. ఇలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అన్ని ప్రాంతాలపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొన్నారు. కుంభమేళా, తిరుపతిని గుర్తుచేసేలా ఈ మేడారం క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.రెండేళ్ల తరువాత తెలంగాణలో మట్టి రోడ్లు కనిపించవని, తెలంగాణ ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా ఉన్నాను కానీ తొలిసారి చారిత్రాత్మక కేబినెట్ భేటీ మేడారం సన్నిధిలో జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు మంత్రి కోమటిరెడ్డి. మారుమూల ప్రాంతంలో కోట్లాది మంది ప్రజలు కొలిచే మేడారంలో కేబినెట్ భేటీలో పాల్గొనడాన్ని అదృష్టంగా భావిస్తా అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 6 వేల కిలోమీటర్ల పైగా రోడ్లను 11,334 కోట్లతో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి 6 వేల కోట్లతో గ్రామాల నుంచి మండల కేంద్రాలకు , మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాల వరకు రోడ్లు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డితో మంత్రులు చర్చించి నిర్ణయం తీసుకున్నాం. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ తరువాత వైఎస్సార్ హయాంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ యూనివర్సిటీ కాలేజీలో ఎంబీఏ, బీటెక్ కోర్సులున్నాయి. ఇప్పుడు యూనివర్సిటీలో లా కోర్సులు, ఫార్మసీ కోర్సు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. అందుకు అవసరమయ్యే పోస్టులను కూడా మంజూరు చేసినట్లు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో రెండున్నర నెలల కాలంలో సమ్మక్క సారలమ్మ మేడారాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. మేడారం ఆలయం అభివృద్ధికి సెప్టెంబర్ నెలలో మాస్టర్ ప్లాన్ విడుదల చేయగా, ఆ తరువాత వర్షాలతో ఇబ్బంది అయినాసాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేశామన్నారు మంత్రి సీతక్క. గతంలో ములుగులో నీళ్లు పారుతున్నాయి కానీ మాకు నీళ్లు రావడం లేదని ఎన్నోసార్లు పోరాటం చేశాం. ఈరోజు ములుగు మండలంలో లిఫ్ట్ ఏర్పాటు చేసి మరో 15, 20 వేల ఎకరాలకు నీళ్ళు అందించే పనులు చేయడానికి తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. 143 కోట్లతో లిఫ్ట్ ఏర్పాటు చేసి, ములుగు మండలంలో వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామన్నారు. రామప్ప చెరువు నుంచి లక్నరంలోకి పైపులైన్ ఇస్తానని సీఎం రేవంత్ మాటిచ్చారు. 30, 35 కోట్లతో పనులు జరుగుతాయి. ఆ నీళ్లు ఏడాది పొడవునా జంపన్న వాగులో ప్రవహిస్తాయని సీతక్క అన్నారు. కేబినెట్ సమావేశాన్ని ఇప్పటి వరకు హైదరాబాద్ దాటి ఎక్కడా ఏర్పాటు చేయలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి రద్దు చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

ప్రకటించడంపై యూరోపియన్ యూనియన్ స్పందించింది. గతేడాది జులైలో అమెరికా, ఈయూ మధ్య కుదిరిరిన వాణిజ్య ఒప్పంద ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు యూరోపియన్ యూనియన్ పేర్కొంది. ఈ విషయాన్ని ఈయూ ఉపాధ్యక్షుడు సీగ్‌ఫ్రైడ్ మురేసన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'గత జులై చేసుకున్న యూఎస్-ఈయూ ఒప్పందాన్ని మేం త్వరలో ఆమోదించాల్సి ఉంది. ఈయూలోకి దిగుమతి అయ్యే అమెరికా వస్తువులపై సుంకాలు ఉండవు. కానీ ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా ఈ ఒప్పంద ఆమోదం మరికొంత కాలం వేచి ఉండాల్సి ఉంటుంది' అని మురేసన్ తెలిపారు.



మరోవైపు ట్రంప్ సుంకాలపై ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ తీవ్రంగా స్పందించారు. ఇది ట్రాన్స్ అట్లాంటిక్ సంబంధాలను దెబ్బతీస్తాయని, అలాగే ప్రమాదకరమైన స్థాయికి దారితీస్తాయని హెచ్చరిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ప్రజలకు ఈయూ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తోంది. ఈ విషయంలో నాటో మిత్ర దేశాల మధ్య తలెత్తిన విభేదాలను చర్చలు ద్వార పరిష్కరించుకోవాలి. డెన్మార్క్, అమెరికా మధ్య గత వారం ప్రారంభమైన ప్రక్రియను ఆధారంగా చేసుకుని ముందుకు సాగేందుకు మేం కట్టుబడి ఉన్నాం. ట్రాన్స్ అట్లాంటిక్ సంబంధాలను సుంకాలు దెబ్బతీస్తాయి. ఇవి ప్రమాదకరమైన స్థాయికి దారి తీసే అవకాశం ఉంది. యూరప్ ఐక్యంగా, సమన్వయంతో తన సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు కట్టుబడి ఉంటుంది' అని ఉర్సులా తెలిపారు. ప్రతిపాదిత టారిఫ్‌లపై చర్చించేందుకు ఆదివారం అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు యూరోపియన్ యూనియన్ ప్రకటించినట్లు కథనాలు వెల్లడించాయి.

## గాజా శాంతి మండలిలోకి భారత్‌కు ట్రంప్ ఆహ్వానం

మొదటిపేజీ తరువాయి..

భాగస్వామ్యమయ్యేందుకు తమకూ ఆహ్వానం అందినట్లు పాకిస్థాన్ కూడా పేర్కొంది. గాజా పరిపాలనకు సంబంధించి రెండు మండళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు అమెరికా ఇప్పటికే ప్రకటించింది. అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదిగా పేర్కొంటోన్న ఈ శాంతి మండలిలో సాంకేతిక నిపుణులతో కూడిన ప్రధాన బోర్డుకు ట్రంప్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. 'ఎగ్జిక్యూటివ్ బోర్డు'గా ఉండే రెండో మండలి సలహాదారుగా వ్యవహరిస్తుందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించాయి. శాంతి మండలిలోని రెండు కీలక మండళ్లకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, అజయ్ బంగా, టోనీ బ్లెయిర్ సహా పలు దేశాల ప్రతినిధులు ఎంపికయ్యారు.

## జాతీయ సమైక్యత చిరునామా, ఎక్కడ?

రాటుతేలినవారు రాజ్యాంగం రాసి
ఓటుకు ప్రచండ శక్తి నిచ్చిన
రాజ్యాంగం మాటున
కాటు ఎలావేయాలో
వేటు ఎలా వేయాలో
ప్రజల నెత్తిన పోటెలా వేయాలో
ఎరిగిన వారు పాలకులు

రాజ్యాంగం చెబుతుంది
రాజ్యంలో ప్రజలందరూ ఒకటేనని
జాతి, కుల, మత, వర్గ
ఆచారాలు వేరైన
ఒకటే ఆత్మ భారతీయత అని

భారతీయత అనే భావన
కులమతాలకతీతంగా
మొగ్గ తొడుగుతుంది బడిలో
పిల్లల మధ్య సోదరభావం
సుహృద్భావం ఏర్పడి
వారితో ఎదిగేది
వారి మధ్య ఒదిగేది
సమైక్యత భావం

ఏలేవారికి ఎలా కుదురుతుంది
ప్రజలు ఎప్పుడు ఏదో విధంగా
గొడవ పడుతుండాలి
కులాల కుమ్ములాటలు
మతాల మంటలు మండుతుండాలి
వారు చెప్పింది గొర్రెల్లా వినాలి
వాళ్లేమో రాజ్యాన్ని ఏలాలి

విభజించి పాలించు సూత్రాన్ని
ఆపోసన పట్టారు
ఒకరికి ఒకరు కలిసి
భారత చెట్టుకు సమైక్యత పూవులు
గా వికసించకుండా
కులాల వారిగా మతాల వారిగా
వర్గాల వారిగా పాఠశాలలు పెట్టి
ఒకర్నొకరు కలవకుండా
మేలు చేస్తున్నామన్నా ముసుగులో
పునాది లోనే వేరు చేస్తున్నారు
ఏరెక్కకు ఆరెక్క దారంతో
కుట్టినంత మాత్రాన పూదండ గా
మారుతుందా? పూవులా
వికసిస్తుందా?
ఎలా చిగురిస్తుంది జాతీయ సమైక్యత

ఇంత చేసి కుల మత వర్ణ భేదాలు
లేని జాతీయ సమైక్యత
అంటూ నిస్సిగ్గుగా ఉపన్యసిస్తారు
నాయకులు



ఎక్కడని వెదికేది
భారతీయత
ఎక్కడ దేశభక్తి
చిరునామా

- ఎర్రం రాజారెడ్డి
కరీంనగర్

# మంత్రులను బద్నాం చేయొద్దు

మొదటిపేజీ తరువాయి..

శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2 కిలో బియ్యం పథకాన్ని గుర్తుచేసుకున్నారు. ఇది మంచి పథకం కనుక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో పేదలకు ఉచితంగా 'సన్నబియ్యం' పంపిణీ చేస్తోందని, ఇది ఎన్టీఆర్‌కు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. సింగరేణి టెండర్ల చుట్టూ జరుగుతున్న ప్రచారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సింగరేణి బొగ్గు మాయమైందని లేక కుంభకోణం జరిగిందని వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. టెండర్లను కేవలం అనుభవం ఉన్న సంస్థలకే కేటాయిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియా సంస్థల మధ్య అంతర్గత గొడవలు ఉంటే అవి తమ మధ్యే వాటిని తేల్చుకోవాలని, కానీ రాష్ట్ర మంత్రులపై అసత్య ప్రచారాలు చేసి ప్రభుత్వ గౌరవానికి భంగం కలిగించవద్దని హెచ్చరించారు. మంత్రులపై ఎలాంటి కథనాలు రాసినా, ముందుగా ముఖ్యమంత్రిగా తన వివరణ తీసుకోవాలని సూచించారు. గత రెండేళ్లుగా తమ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోందని, ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. రాబోయే పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలుపుతామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



తమకు కొన్ని మీడియా రాసే అసత్య కథనాలతో లాభం పొందాలని బీఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుందన్నారు.సంక్షేమ పథకాల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత దీ=ా ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల మంజూరు నిలిచిపోయిందని, కానీ తమ ప్రజాపాలనలో లక్షలాది మందికి కార్డులు అందజేశామన్నారు. దివంగత వైఎస్సార్ రైతులకు ఉచిత విద్యుత్ అందించిన స్ఫూర్తితో, ప్రస్తుతం తాము ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా పేదలను మోసం చేసిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని తెలిపారు. భద్రాచలం అభివృద్ధి కోసం అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన రూ. 100 కోట్ల హామీ నెరవేరలేదని, ప్రస్తుతం తమ ప్రభుత్వం భూసేకరణ జరిపి అయోధ్య తరహాలో భద్రాద్రిని అద్భుతంగా తీర్చిదిద్దుతుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కాగా.. మీడియా సంస్థ ఏకంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై మరో మీడియాలో కథనాలు రాయడంతో మరోసారి తెలంగాణ రాజకీయాలు హీటెక్కాయి. దీనిపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో తనపై రాసిన కథనాలపై మల్లు భట్టివిక్రమార్క.. ఏబీఎన్ రాధాకృష్ణ పై సీరియస్ అయ్యారు. అదే విధంగా నేను గాలికి వచ్చిన వాడిని కాదన్నారు. 40 సంవత్సరాలు సభ బయట, లోపల పోరాటం చేసి ఈ పొజిషన్ కు వచ్చినట్లు చెప్పారు. ఇలాంటి నీచ, నికృష్టపు, దిగజారిపోయి రాజకీయాల కోసం ఇలాంటి కథనాలు స్ప్రెడ్ చేసే వీక్ క్యారెక్టర్ నాది కాదంటూ భట్టి విక్రమార్క ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు ఏబీఎన్ రాధాకృష్ణ రాసిన కట్టు కథ వెనుక ఎవరు ఉన్నారు, ఎవరు రాయించారు, ఏ రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయి అనేది సాయంత్రం చెప్తానన్నారు. ఏబీఎన్ రాధాకృష్ణ ఒక కట్టు కథని, ఒక పిట్ట కథని అల్లి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టడానికి నామీద ఒక కథనం రాస్తే నిజమైపోదన్నారు. గతంలో తనమీద ఆరోపణలు వచ్చాయి కాబట్టి.. నైని కోల్ బ్లాక్ గనుల టెండర్లు కాన్సెల్ చేసి మళ్లీ కొత్త టెండర్లు వెయ్యండని చెప్పినట్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఏబీఎన్ రాధాకృష్ణ లాగా ఏది పడితే అది రాయనని, తనకు బాధ్యత ఉందని భట్టి విక్రమార్క అన్నారు. అదే విధంగా తన మీద అబద్ధాలు రాసిన ఏబీఎన్ రాధాకృష్ణకు చంద్రబాబు మీద, రేవంత్ రెడ్డి మీద ప్రేమ ఉండొచ్చన్నారు. అయితే.. తాను గతంలో దివంగత నేత, వైఎస్ రాజశేఖర్ రెడ్డికి సన్నిహితుడుని కాబట్టి ఆయన మీద కోపం నా మీద చూపించడానికి రాసి ఉండొచ్చన్నారు. మొత్తంగా మీద తనపై సదరు మీడియాలో రాసిన కథనాలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాత్రం చాలా సీరియస్ గా ఉన్నారు.

# ఖానాపూర్‌లో ఘనంగా సాయిబాబా పల్లకి సేవ

పుర వీధుల గుండా ఊరేగింపు గోదారి ప్రాంతాన మహా అన్నదానం







**ఖానాపూర్ జనవరి 18(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో గల శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ ఆలయ ప్రాంగణంలోని సాయిబాబా వార్షికోత్సవం ఈ నెలలో 14 నుండి ప్రారంభమై 21 వరకు వివిధ ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు జాతరతో ముగుస్తుంది ఈ కార్యక్రమంలో భాగంగా పుష్య మాస అమావాస్య ఆదివారం రోజు పవిత్ర సాయిబాబా ఉత్స విగ్రహం ఊరేగింపు పట్టణంలోని పురవీధుల గుండా అత్యంత వైభవంగా సాగింది. ఈ మేరకు సాయిబాబా వేషధారణతో పాటు ఆ భక్తుడు చేసిన బాబా పాటలతో పాటు రామ కృష్ణ శ్రీమహావిష్ణు విఠలేశ్వర నృత్యాలు ఆయా పట్టణంలోని ముఖ్య పురవీధుల్లో ప్రజల్ని ఆకట్టుకున్నాయి శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాధి జంగల్ హనుమాన్ నుండి విద్యానగర్ పద్మావతి నగర్ శాంతినగర్ శివాజీ నగర్ అంబేద్కర్ నగర్ దిలావర్పూర్ చౌరస్తా సాయి నగర్ శ్రీరామ్ నగర్ మీదుగా పవిత్ర ఉత్తరవాహిని గోదావరి నది తీరం వరకు సాగి అక్కడ ఉత్సవ విగ్రహాలకు స్నానాలు ఆచరింపజేశారు కార్యక్రమంలో పల్లకి సేవలో ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్‌తోపాటు ఆలయ కమిటీ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ బక్కశెట్టి కిషోర్ ఆకుల శ్రీనివాస్, కరిపే శ్రీనివాస్ ఏనుగందుల నారాయణ బిసి రాజన్న ముఙల విలాస్ సల్ల చంద్రహాస్ రాజేందర్ మల్లేష్ భీమన్న తో పాటు వందలాది మంది భక్తులు పాల్గొనగా అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.

# సర్వదేవతల మంగళ హారతులు పుస్తకావిష్కరణ



**మంచిర్యాల, 18, జనవరి (ప్రజా జ్యోతి) :** బ్రహ్మశ్రీ యెర్రోజు వెంకట రాయ శర్మ విరచిత " సర్వ దేవతల మంగళహారతులు" పుస్తకావిష్కరణ కార్యక్రమం మంచిర్యాల పట్టణం లోని గర్మిళ్ల శ్రీ సరస్వతీ శిశు మందిరము (ఓవర్ బ్రిడ్జి) పాఠశాలలో ఆదివారం మంచిర్యాల జిల్లా సాహితీ సంరక్షణ సమితి, సంగీత సాహిత్య సుధావాహిని ఉభయ సంస్థల ఆధ్వర్యంలో దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల చెన్నూర్ ప్రిన్సిపల్, శతావధాన ష్టావధాని, శతావధాని పూర్ణచంద్ర, డాక్టర్ మారేపల్లి వెంకటరమణ పట్వర్ధన్ ల చేతుల మీదుగా ఆవిష్కరించారు . విశిష్ట అతిథిగా యెర్రోజు విశ్వంభర శర్మ, గౌరవ అతిథులుగా డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ ,ఆత్మీయ అతిథులుగా బోనగిరి రాజ రెడ్డి, పొనకంటి దక్షిణామూర్తి , డాక్టర్ దాసరి శ్రీనాథ్ గౌడ్ హాజరు అయ్యారు . ఈ పుస్తకంపై నోముల చంద్రశేఖర్ చక్కని సమీక్షను అందించారు. కృతికర్త యెర్రోజు వెంకటరాయ శర్మ దంపతులు,బంధువులు, కవులు, కవయిత్రులు, కళాకారులు, సాహిత్య అభిమానులు ఇందులో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ పట్వర్ధన్ మాట్లాడుతూ, సృష్టి స్థితి లయ కారకుడైన భగవంతున్ని ప్రసన్నం చేసుకోవడానికి, సత్వ రజో తమో గుణాలలో కొట్టుమిట్టాడుతూ జీవుడు అనేక సమస్యలతో సతమతమౌతున్నపుడు జీవకోటికి భగవంతుడు తోడు నీడగా ఉండగలడని, వైదికమైన కర్మలలో, దేవతార్చనలో, పూజలు వ్రతాలతో భగవంతుని అనుగ్రహం పొందుతారని ఆకాంక్షించారు. మాయా సంసారాన్ని దాటుటకు భక్తియే ఏకైక మార్గమని ఆత్మ శుద్ధిగా పూజిస్తే దైవం సాక్షాత్కరించగలడని అన్నారు. రచయిత మనసా వాచ కర్మణ నిత్యం భగవంతుని సన్నిధిలో తరిస్తూ సర్వ భక్త జనులు శ్రేయస్సును కాంక్షిస్తూ సర్వ దేవతల మంగళహారతులను అందించడం జరిగిందని అన్నారు. ఉభయ సంస్థ ల కార్యవర్గ సభ్యులు ఈ సందర్భంగా రచయిత ను ఘనంగా సన్మానించారు. .గొల్లపల్లి బ్రహ్మయ్యాచార్య వందన సమర్పణ తో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన మహా గొప్ప నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్



**మంచిర్యాల/బెల్లంపల్లి, 18, జనవరి (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన మహా గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు . స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పార్టీ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వర్ధంతి సందర్భంగా రోగులకు ఫ్రూట్స్ ను పంచడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని టిడిపి పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. పట్టణ అధ్యక్షులు ఎస్సీ, ఎల్ యు ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం హార్నిష్ఠలు పూర్తి చేసిన గొప్ప నాయకుడని , తెలుగుదేశం పార్టీ స్థాపించిన తర్వాత ప్రజల సంక్షేమం గురించి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడని అన్నారు . అలాగే పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు, మండల వ్యవస్థ పునరుద్ధరణ, జనతా వస్త్రాలు, రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళా డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు, హైదరాబాదులో హైటెక్ సిటీని ప్రారంభించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని, సింగరేణిలో కూడా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి సింగరేణిలో పరుగు పందెం ద్వారా 40 వేల మందికి ఒక్క నయాపై తీసుకోకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగిందన్నారు .నేడు సింగరేణి మూడు పువ్వులు ఆరు కాయలు లాగా అలాగే సింగరేణిని బి ఎఫ్ ఆర్ లోకి వెళ్లకుండా సింగరేణి రక్షించి పది శాతం లాభాల్లో వాటా ఇప్పించిన ఘనత ఆ మహనీయునిది అన్నారు . తెలంగాణలో ఎన్నో నీటి ప్రాజెక్టును కూడా నిర్మించి నా ఘనత ఆనాయకునిదని, ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను



ప్రవేశపెట్టి పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్సీ ఎల్ యు ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ సింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం, యస్ సి ఎల్ యు అధ్యక్షులు గద్దెల నారాయణ, పట్ట పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, బెల్లంపల్లి మండల అధ్యక్షులు రామ్ టైంకి హరిబాబు, యువ నాయకులు గోమాస వెంకటేష్, పుల్లూరి పోశం, ఉపాధ్యక్షులు గజ్జల దుర్గయ్య, రామగొని గంగాధర్ గౌడ్, మాదాసి గోపాల్, ఎండి అన్వర్, బి.సత్యనారాయణ, ఏ.శ్రీనివాస్, ఎం రాజు, ఎం చంద్రమౌళి లు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తక్షణమే నియమించాలి

- సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై ఆలోచనలు చేయాలి
- కోల్ బెల్ట్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో త్వరలో సమావేశం
- తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్



**మంచిర్యాల, 18, జనవరి (ప్రజా జ్యోతి) :** సింగరేణి సంస్థకు పూర్తి స్థాయి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తక్షణమే నియమించాలని, సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై ఆలోచనలు చేయాలని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు . సింగరేణి భవిష్యత్తు, కార్మిక సమస్యలపై మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో ఆదివారం శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ అధ్యక్షతన జరిగిన ఐఎన్‌టీయూసీ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం కు – ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ బి .జనక్ ప్రసాద్ పాల్గొన్నారు .సింగరేణి సంస్థ భవిష్యత్తు పరిరక్షణతో పాటు కార్మికుల దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కార లక్ష్యంగా ఐఎన్‌టీయూసీ కేంద్ర నాయకులు, ఏరియా సెక్రటరీలతో విస్తృత స్థాయి సమీక్ష సమావేశంను నిర్వహించారు .ఈ సమావేశానికి ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, సింగరేణి సంస్థ భవిష్యత్తు, యూనియన్ బలోపేతం, కార్మిక సమస్యల పరిష్కారంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, గత కార్యాచరణలో భాగంగా కోల్ బెల్ట్‌కు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులతో కలిసి ఈ నెల 13న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సంబంధిత మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉన్నతాధికారులతో హైదరాబాద్ సచివాలయంలో నిర్వహించాల్సిన సింగరేణి రివ్యూ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడిందని తెలిపారు. ఆ సమావేశాన్ని అత్యంత త్వరలోనే నిర్వహించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.

నేటి ఈ సమావేశంలో ప్రధానంగా పలు అంశాలపై చర్చించారు. వివరాల ప్రకారం సింగరేణి అధికారులకు పీఆర్పీని వెంటనే చెల్లించాలని, మణుగూరు డీప్ మోస్ట్ ఎక్స్‌టెన్షన్ ఓపెన్‌కాస్ట్, కోయగూడెం తదితర తెలంగాణ ప్రాంత బొగ్గు గనుల ప్రాజెక్టులను సింగరేణికే బేషరతుగా కేటాయించాలని, సింగరేణి కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి పథకం మరియు రూ.25 లక్షల వడ్డీలేని రుణాన్ని వెంటనే అమలు చేయాలని, కార్మికులు చెల్లిస్తున్న ఆదాయ పన్నును కోల్ ఇండియా సంస్థలో అమలులో ఉన్న విధానాన్ని అనుసరించి తిరిగి చెల్లించాలన్నారు . అలాగే మారు పేర్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, ప్రతి నెల కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి 95 శాతం మెడికల్ ఇన్వాల్యుయేషన్ అమలు చేయాలని, మూడు రీజియన్లలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో తక్షణమే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు . కొత్త గనుల ఏర్పాటు ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కార్మికుల డ్రెస్ కోడ్ విధానంలో నగదు చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని, మైనింగ్, టెక్నికల్, ఈపీ , ఎస్ డి ఎల్ ఆపరేటర్లు, మెడికల్ తదితర విభాగాల ఉద్యోగుల ప్రమోషన్ పాలసీని పునఃపరిశీలించి న్యాయం చేయాలని, సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించి, వారికి విద్య, వైద్యం, గృహ సౌకర్యాలు కల్పించాలన్నారు. సిపిఆర్ఎంఎస్ వైద్య కార్డు పరిమితిని 8 లక్షల నుంఛి 15 లక్షలకు పెంచి రిటైర్డ్ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమస్యలతో పాటు సింగరేణి భవిష్యత్తు పరిరక్షణ, అభివృద్ధి లక్ష్యాలు మరియు ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతంపై విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు . కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ ఎల్లవేళలా ముందుండి పోరాడుతుందని జనక్ ప్రసాద్ తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు, ప్రభుత్వ అధికారులతో సింగరేణిపై సమీక్ష సమావేశం నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని మరో సారి అయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీలు, రవీందర్ రెడ్డి, జీవన్ జోయెల్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్, నాయకులు తిరుపతి రాజు, భీంరావ్, మనోజ్, చందు, పేరం రమేష్, రాపర్తి శ్రీనివాస్, శీలం చిన్నయ్య, సత్యనారాయణ, మహేష్ మరియు ఇతర కేంద్ర నాయకులు ఏరియా సెక్రటరీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కవ్వాల్ అభయారణ్యం అటవీశాఖ పరిధిలో జంతు గణన

– ఎఫ్డిఓ శివకుమార్ వెల్లడి



**ఖానాపూర్ జనవరి 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అటవీ సంరక్షణ శాఖ ఆధ్వర్యంలో జంతు గణన కార్యక్రమాలు ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎఫ్డిఓ శివకుమార్ ఖానాపూర్ లో ఒక ప్రకటనలో తెలిపారు రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు తెలంగాణవ్యాప్తంగా ఏకకాలంలోనే జంతుగణన జరగగా ఈ ప్రాంతంలోని కవ్వాల్ అభయారణ్యం లో కార్యక్రమం ఈనెల 20 నుండి 25 జనవరి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇందులో మూడు రోజులపాటు శాఖాహార జంతువుల గణన మరో మూడు రోజులు మాంసాహార జంతువుల గణంకాలు జరిపి రాష్ట్ర అటవీ శాఖ సంరక్షణ అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు ఇందులో 35 మంది వాలంటీర్లు పాల్గొంటారని శివకుమార్ తెలిపారు.

## బీజేపీ మంచిర్యాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**మంచిర్యాల, 18, జనవరి (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల కార్పొరేషన్ , పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీకి ఆదివారం బీజేపీ నాయకులు పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల టూ టౌన్‌లో ఉంటున్న దాదాపు 70 వేల మంది ప్రజలు గత 60 సంవత్సరాలుగా రైల్వే లైన్ కారణంగా నరకయాతన అనుభవిస్తున్నారని, టూ టౌన్ ప్రజల్ని ఓటర్లుగానే గుర్తించారని, గత కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల నాయకులు పట్టించుకోలేదని, కానీ బీజేపీ రాష్ట్రఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ చలవతో వారెన్నో సార్లు రైల్వే జీఎంని ఢిల్లీలో రైల్వే మినిస్టర్ ని కలిసి ప్రజల సమస్యల్ని విన్నపించడం జరిగిందని తెలిపారు . అందుకు కేంద్ర ప్రభుత్వం మంచిర్యాలకి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయడం జరిగిందని, దీనికి గాను 30 కోట్ల ను కూడా విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా రఘునాథ్ చలవతో అండర్ బ్రిడ్జి, వందే భారత ఎక్స్ప్రెస్ లు కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో మోడీ కి కృతజ్ఞతా పూర్వకంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనీరయర్ నాయకులు,కార్యకర్తలు రంగ శ్రీశైలం,బోయిని హరికృష్ణ అమిశెట్టి రాజ్ కుమార్, పురుషోత్తం జాజు, పొనగంటి మధు, పట్టి వెంకటకృష్ణ, తరుణ్ సింగ్ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

## పిఈటీఏ సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నిర్మల్, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఈటీఏ సంఘ అధ్యక్షులు గుగ్లవత్ అంబాజీ, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ నాయకులు కమల్ నయన్, శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, గంజి రాజు, పాతర్ల గణేష్, రాజేష్, విఠల్, ఈర్ల విజయ్, దీక్షిత్ రెడ్డి, ఉదయ్, తో పాటు, పిఈటీఏ సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఏక్తా సంఘం సభ్యులకు విశిష్ట అవార్డు

ఖడ్మిన్ ఇ ఉమ్మత్ నాందేడ్ జిల్లా మహారాష్ట్ర ఆధ్వర్యంలో




**నిర్మల్, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఏక్తా సంఘం అధ్యక్షులు షేక్ ముజాహిద్ తో పాటు సంఘం సభ్యులందరికీ హజ్రత్ అనాస్ అవార్డుతో సన్మానం చేయడం జరిగింది. నిర్మల్ లో ప్రజా సేవ చేస్తున్న సొసైటీ ను గుర్తించి సామాజిక సేవకులకు అందరికీ విశిష్ట పురస్కారంతో సన్మానం చేయడం మన నిర్మల్ జిల్లా కి గర్వ కారణమైన విషయం.మా సొసైటీ సేవలను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు ఖడ్మిన్ ఇ ఉమ్మత్ సభ్యులందరికీ షేక్ ముజాహిద్ సభ్యులు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు అందుకున్న సొసైటీ సభ్యులు షేక్ ముజాహిద్ అబ్దుల్ సాజిద్, మోసిన్ చౌశ్, అఫ్రోస్ పాషా ఖాన్, సొసైటీ సోషల్ మీడియా ఇంచార్జ్ ఫాజిల్ హాష్మి అమన్, ఇమ్రాన్, మూసేబు, అల్మాస్ జుబేర్ ,షేక్ అఖిల్, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మారం పోచమ్మ అమ్మవారికి గంగా జల అభిషేకం



**లక్ష్మణ్ చందా, జనవరి 18, (ప్రజా జ్యోతి) :** మండలంలోని ధర్మారం గ్రామం లో మాఘీ అమావాస్య పురస్కరించుకొని భక్తులు గోదావరి నది తీరానికి వెళ్లి పవిత్రమైన గోదావరి స్నానమాచరించి, డప్పుల చప్పులతో, సన్నాయి వాయిద్యాలతో, శివసత్తుల పూనకాలు, నృత్యాలు వేసి భక్తులకు దర్శనం ఇస్తారు. ఇది ఊరేగింపులో ముఖ్యమైన ఘట్టం,గంగా జలాన్ని ఊరేగింపుగా, భక్తి శ్రద్ధలతో గ్రామస్తులు భక్తులు తమ ఇలవేల్పుగా భావించి పోచమ్మ తల్లిని గ్రామ దేవతగా భావించి అమ్మవారికి గంగ జలం సమర్పిస్తారు. అమ్మవారు ప్రజలను వ్యాధులు కష్టాల నుండి రక్షిస్తుందని, ఇది దుష్టశక్తులను తొలగించి, వ్యాధుల నుండి రక్షించి, సకల శుభాలు చేకూరుస్తుందని ఇక్కడి ప్రజల నమ్మకం

## ఖానాపూర్‌లో 20 సంవత్సరాల పూర్వ

ఎస్ఎస్సి సి విద్యార్థినుల అపూర్వ సమ్మేళనం



**ఖానాపూర్ జనవరి 18 (ప్రజాజ్యోతి) :** గత 20 సంవత్సరాల క్రితం 10వ తరగతి పదవ చదువు కున్న ఎస్ఎస్సి బ్యాచ్ 2004–2005 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జరిగింది జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఖానాపూర్ లో చదువుకున్న విద్యార్థినిలు ఎక్కడెక్కడో ఉన్నవారిని ఆహ్వానించి వారిని ఘనంగా సన్మానించారు అలనాటి జ్ఞాపకాలను మననం చేసుకొని తీపి గుర్తులను నెమరేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత ఎల్లాపూర్ ప్రధానోపాధ్యాయురాలు ఆసూరి రమాదేవి, విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యా యురాలు సునీత, ఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీలత, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు లావణ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, తదితర గురువులు పాల్గొనగా విద్య నభ్యసించే తరుణంలోని విషయాలను చర్చించుకుని ఆనందపడ్డారు ఈ సందర్భంగా గురువులందరినీ పూర్వ విద్యార్థులు సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## కోతులు దొరికాయోచ్ కోతుల పట్టివేత కోసం బోన్ల ఏర్పాటు





**నిర్మల్, జనవరి 18 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కోతులను పట్టుకునేందుకు సర్పంచ్ కరిపే రవళి విలాస్ ఆధ్వర్యంలో బోన్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరిపే రవళి విలాస్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కోతుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించెందు కోసం ఈ బోన్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బోనులో పడిన కోతులను తీసుకువెళ్లి అడవి ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందని తెలిపారు. తాను సర్పంచ్ గా గెలిచినా నెల రోజుల వ్యవధిలోనే తమ సమస్యను గుర్తించి కోతుల పట్టివేత కోసం సర్పంచ్ కరిపే రవళి విలాస్ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెన్న రాజేశ్వర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, బిజెపి నాయకులు ఆడెపు మహేందర్, తుల మహేందర్, దాసరి కృష్ణ, నవీన్, అల్లాడి నర్సయ్య,శ్రీగాదె గోవర్ధన్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## మంచిర్యాలలో ఈ నెల 19వ “ప్రజావాణి” రద్దు

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 18, జనవరి (ప్రజా జ్యోతి) :** మున్సిపల్ ఎన్నికలు– 2026 పనులు, పలువురు రాష్ట్ర మంత్రుల పర్యటన దృష్ట్యా ఈ నెల 19న (సోమవారం) జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే “ప్రజావాణి” కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# మౌని అమావాస్య పడమటి అంజన్న గుడిలో అన్నదానం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
అతి పురాతనమైన పడమటి అంజన్న దేవాలయంలో మౌని అమావాస్యను పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం ఎం ఆర్ ఎఫ్ టైర్ల డీలర్ జి.మల్లారెడ్డి కళావతి కుటుంబ సభ్యులు భక్తలకు అన్నదానం నిర్వహించారు. హిందువులకు





మౌని అమావాస్య ఎంతో పవిత్రమైందని ఈరోజు చేసే పూజలు అన్నదానాలు.తమకు అంత మంచే జరుగుతుందని భక్తుల నమ్మకం శ్రీ పడమటి ఆంజనేయస్వామి దర్శించుకోవడానికి పెద్ద మొత్తంలో వచ్చు భక్తుల సౌకర్యార్థం మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. అంతకు ముందు పడమటి అంజన్నకు ప్రత్యేక పూజలు నిర్వహించి పలు గ్రామాల నుంచి వచ్చే అంజన్న భక్తులకు అన్నదానం చేశారు. భక్తలకు ఆకలిబాదలు తీర్చడం మానవత దృక్పథమని దీని ప్రతి ఒక్కరూ ఆచరిస్తే భక్తుల ఆకలి బాధలతో ఉండేవారికి కొంత మేలు చేసిన వారౌతామన్న సేవతో చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే పట్టణంలో భవాని మాత మారేమ్మ ఆలయం దగ్గర శ్రీ అయ్యప్ప స్వామి భక్తులు. మల్లికార్జున స్వామి దేవాలయం. ఉమామహేశ్వర ఆలయం భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నప్రసాదం వితరణ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు భక్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ డైరీ, క్యాలెండర్స్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి 2026 నూతన సంవత్సరపు భారత రాష్ట్ర సమితి,పార్టీ



డైరీ మరియు నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ కేటాయించిన అభ్యర్థులకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న టువంటి బూటకపూ హామీల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఎలక్షన్ల ముందుకు వెళ్లాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు,మాజీ కౌన్సిలర్ లు ఎరుకలి మొగులప్ప, జగ్గలి రాములు, కుమ్మరి రవి, మన్నన్ , శివారెడ్డి,ఈశ్వర్ యాదవ్,నేతాజీ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ మండల కమిటీ 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

మహబూబ్‌నగర్, జనవరి 18 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మిడ్జిల్ మండలంలోని విశ్వకర్మ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మిడ్జిల్ వ్యాపార సంఘం అధ్యక్షుడు గంజి కృష్ణ, రెడ్డి యువజన సంఘం సభ్యుడు దోమ కరుణాకర్ రెడ్డి హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం శిల్పకళ, వృత్తి నైపుణ్యాల్లో విశిష్టమైన సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. సంఘటితంగా ముందుకు సాగుతూ యువతకు వృత్తి పరమైన మార్గదర్శకత్వం అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ గౌరవాధ్యక్షులు వెంకటాచారి, ఆచారి, చంద్రమౌళి చారి, అధ్యక్షుడు కమ్మరి భాస్కరాచారి, ఉపాధ్యక్షుడు భాస్కరాచారి పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు లక్ష్మీనాచారి, శేఖర్, అఖిల్, ఆదిత్య చారి, శ్రీనివాస్ చారి, శివచందర్, నరసింహ చారి, శ్రీధర్, విష్ణు చారి, రవిప్రకాశ్, రమేష్ చారి, అరుణ్ చారి, మలేష్, శివ, మహేష్, రమేష్, ఉదయ్ చారి, మల్లేష్ చారి, సతీష్ చారి, దోనూర్ భాస్కర్, మురళి, ఈశ్వర చారి, చంద్రశేఖర్ చారి, ఆచారి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణాన్ని అడ్డుకోవడం ప్రజావిరుద్ధం

- నీతిమాలిన రాజకీయాలకు తెరలేపిన బిఆర్ఎస్
- గొల్లపల్లి రిజర్వాయర్ విషయంలో తెరచాటు రాజకీయాలు
- నాడు జి ఓ లు నేడు ధర్నాలా..?
- కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూడలేక ఆపసోపాలు
- గోపాల్ పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు

వనపర్తి ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం విషయంలో టిఆర్ఎస్పార్టీ కావాలనే తెరచాటు ఐరాజకీయాలకు పాల్పడుతూ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటోం దని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గొల్లపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన పత్రిక సమావేశంలో గోపాల్ పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. మే జీవోలు జారీ చేసి, సర్వేలు పూర్తి చేసిన ప్రాజెక్టును నేడు కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అసహనంతో వ్యతిరేకిస్తూ ధర్నాలు చేయడం పూర్తిగా ప్రజావిరుద్ధ చర్య అని పేర్కొన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్‌తో పాటు మరో 20 రిజర్వాయర్ల ఏర్పాటుకు 21 అక్టోబర్ 2016న అప్పటి ప్రభుత్వం జి ఓ No.941 జారీ చేసిన విషయాన్ని బి ఆర్ ఎస్ నాయకులు మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అన్ని సాంకేతిక సర్వేలు పూర్తయ్యాక 26 ఫిబ్రవరి 2018న గొల్లపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన మ్యాపింగ్ కూడా పూర్తయ్యిందని తెలిపారు. రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోయే రైతులకు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఎకరాకు కేవలం రూ.6 లక్షల 50 వేల నష్టపరిహారం మాత్రమే ప్రకటించిందని గుర్తు చేశారు. అయితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు చెల్లించిన పరిహారానికి మించి, దాదాపు ఎకరాకు రూ.20 లక్షలకు పైగా నష్టపరిహారం చెల్లించేందుకు ముందుకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి రూ.1100 కోట్లతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలిపారు. ఈ రిజర్వాయర్ ద్వారా వనపర్తి నియోజకవర్గంలోని 42,663 ఎకరాలకు శాశ్వత సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. నాటి నిపుణుల బృందం కూడా ఈ ప్రాజెక్టుతో గొల్లపల్లి, చీర్కపల్లి గ్రామాలకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టంగా నివేదిక ఇచ్చిందన్నారు. లక్షల కోట్లతో నిర్మించిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా వనపర్తి నియోజకవర్గానికి ఇప్పటికీ చుక్క నీరు రాకపోవడం దురదృష్టకర మని విమర్శించారు. ప్రాజెక్టులు కట్టామని గొప్పలు చెప్పుకున్న నాయకులు, వాటి ద్వారా రైతులకు నీరు అందకపోవడానికి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లోని అమాయక ప్రజలను రెచ్చగొట్టి ధర్నాలు చేయించడం, రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవడం ఎంత మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం తప్పకుండా జరిగి తీరుతుందని, తద్వారా వనపర్తి నియోజకవర్గానికి పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. దమ్ముంటే ధర్నాలు చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు తమ పార్టీ అధినేతను వనపర్తికి పిలిపించి, గొల్లపల్లి రిజర్వాయర్‌ను రైతుల కోసమా? కమిషన్ల కోసమా? మంజూరు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. రైతుల కోసం అయితే ప్రాజెక్టును కొనసాగిద్దాం, కమిషన్ల కోసమైతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్యుత రామారావు, కొంకి వెంకటేష్, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు, రేవల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జమ్మి మల్లేష్, పార్టీ నాయకులు గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అనసూయ, చీర్కపల్లి గ్రామ సర్పంచ్ రవి పార్టీ, నాయకులు భాస్కరరావు, శాంతయ్య, సురేష్ గౌడ్, శేఖర్ రావు, బండరాయిపాకుల సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ సుకుమార్ రెడ్డి, పాతతాండ గ్రామ సర్పంచ్ శ్రీను నాయక్, ఎక్కే వెంకటేష్ గౌడ్, నరసింహ, ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుకేందర్ రెడ్డి, సురేందర్, రామచందర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ సర్పంచ్లు ఉపస ర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దుకై జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ ప్రదర్శనను విజయవంతం చేయండి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక రైతు వ్యవసాయ కూలీల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు జరగబోయే నారాయణపేట జిల్లా కేంద్రంలో ర్యాలీ,ప్రదర్శనలో ఔట్సోర్సింగ్ కార్మికులు, అంగన్వాడి,ఆశ,మిడ్ డే మీల్స్ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, వివో ఏలు, ఆర్పీలు, ఆటో కార్మికులు, అమాలీలు, భవనిర్మాణ కార్మికులు, ప్లంబర్సు, జాతీయ గ్రామీణ ఉపాధి కూలీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని రేపు జిల్లా కేంద్రంలో మోడీ ప్రభుత్వ విధాలను వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవింద్ రాజ్ మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం ప్రజల హక్కులను కాలరాయడమే కాక రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది ప్రజా సంక్షం ఇస్తూనే కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రాయితీ ని ఇచ్చింది. అంతేకాకుండా 29 కార్మిక చట్టాలు ఉంటే వాటిని నాలుగు లేబర్ కోడులుగా తీసుకురావడం జరిగింది. కనీస వేతనాలు అడగకుండా, సంఘం పెట్టుకునే హక్కు లేకుండా, పిఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా మోదీ ప్రభుత్వానికి నిదర్శనం ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 8 గంటల నుండి 12 గంటల వరకు పని పెంచడం ఎంతవరకు సమంజస మని ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేగాకుండా 2025 లో వామపక్ష ల పోరాటాల ఫలితంగా జాతీయ ఉపాధి హామీ గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావడం జరిగింది కానీ ఇప్పుడు ఈ పనిలో దళితులు మైనార్టీలు బీసీలు , మధ్యతరగతి కుటుంబాలు పనిచేస్తు న్నాయి పని లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఇవాళ కేంద్రం రాష్ట్రాల పైన రుద్దడం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తా ఉంది ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం తక్షణమే దాని ఉపశమించుకోవాలని నూతన విద్యుత్ సవరణ చట్టం తీసుకురావడం జరిగింది. దాన్ని కూడా రద్దు చేసుకోవాలని ఈ నాలుగు చట్టాలను తక్షణమే రద్దు చేసుకోవాలని సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో జరిగే 19 ర్యాలీలో ప్రదర్శనలో అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు గోవిందరాజ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అశోక్ రైతు సంఘం మండల నాయకులు ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.



# సింగోటం జాతర కన్నుల పండుగ సింగం రథోత్సవం

కొల్లాపూర్ జనవరి 18 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండలనికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న సింగోటం లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సింగోటం గ్రామంలో ఆదివారం రోజు లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తారు. లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవం తీరు రథోత్సవం తేరు అంగరంగ వైభోగంగా లక్ష్మీదేవి దేవాలయం వరకు తేరు బయలుదేరినది. లక్ష్మి నరసింహ స్వామి రథోత్సవానికి ముఖ్య అతిథులుగా ఆలయ ట్రస్ట్ ధర్మకర్త కొల్లాపూర్ సహోస్తానా దిశలు ఆదిత్య లక్ష్మణరావు వచ్చి వారి కులదైవం దేవుదునిగా భావించి స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపించి రథోత్సవ తీరులో పాల్గొంటారు వారితోపాటు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిజెపిపార్టీ జిల్లా మాజీ అధ్యక్షులుఎ లేని సుధాకర్ రావు. గ్రామ సర్పంచ్ ఆదిరాల యాదన్న గౌడ్. ఆధ్వర్యంలో రథోత్సవ తేరు కార్యక్రమం కొనసాగి స్తారు .
ఇట్టి కార్యక్రమాన్ని తిలకించడానికి రెండు రాష్ట్రాల ప్రజలు తెలంగాణ ప్రాంత ప్రజలు రాయలసీమ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి రథోత్సవం బయలుదేరిన సమయంలో గొలుసులు పట్టుకొని వారి మొక్కుబడులను తీర్చమని



స్వామివారిని వేడుకుంటున్న భక్తులు ఇలా ప్రతి సంవత్సరము సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సింగోటం లక్ష్మీనరసింహస్వామి జాతర రథోత్సవం జరుగుతుంది కాబట్టి దేవాలయము ముంగట ఉన్న మండపంలో ఉన్న రథోత్సవం 1000 మీటర్ల దూరంలో ఉన్న లక్ష్మి దేవి దేవాలయం వరకు రథోత్సవం తీరును రెండో రాష్ట్రాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రథోత్సవం గొలుసులు పట్టుకొని లాగుతారు. మళ్లీ తిరిగి యధావిధి ఉన్న స్థానంలో మండపం దగ్గరికి వస్తుంది భక్తులు ఇక్కడి నుండి అక్కడి వరకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని రథం లాగి మొక్కుబడులు తీర్చుకుంటారు. స్వామివారి తేరును చూడడానికి రెండు కన్నులు సరిపోవు ఇసుక వేస్తే రాలని భక్త జనాలు సందడితో స్వామి వారి కీర్తనలు డబ్బు మేళాలతో ఊరేగింపు అలా స్వామివారి రథోత్సవం కార్యక్రమం జరుగును. నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం కొల్లాపూర్ నియోజక వర్గం పోలీస్ యంత్రాంగం ఇట్టి కార్యక్రమానికి బందోబస్తుగా పాల్గొన్నారు.

# శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు

మల్దకల్ జనవరి 17(ప్రజా జ్యోతి డివిజన్):
కోరిన కోరికలు తీర్చే కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం అమావాస్య రావడంతో వేలాది మంది భక్తులు క్యూలైన్ ద్వారా శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు.దేవాలయంలో ఉదయం అభిషేకాలు అర్చనలు అనంతరం ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు భక్తులకు స్వామివారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి



ఆధ్వర్యంలో భక్తులకు అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారు.అమావాస్య సందర్భంగా దేవాలయ ఆవరణలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర హరికథను ప్రముఖ భాగవతార్ ఆంజనేయులు ఆలపించగా తభల బండలయ్య హార్మోని సుధాకర్ సహకారం అందించారు.దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా,రాత్రి భక్తులకు శాంతినగర్ శివ శివాని స్కూల్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,బాబురావు,సీతారాం రెడ్డి,రామచంద్రా రెడ్డి,నరేందర్, చంద్రశేఖర్ రెడ్డి,రాముడు,పద్మా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన

**ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తోరూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

నాగర్ కర్నూల్, జనవరి 18 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి):
నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం పర్యటించ నున్నరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి సోమవారం ఉదయం 9.00 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి ఉదయం 11.30 గంటలకు నాగర్‌కర్నూలు చేరుకుంటారని తెలిపారు.ఈ సందర్భంగా నాగర్‌కర్నూలు పట్టణంలోని యెండబెట్ల వద్ద కేసరి సముద్రం హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి,ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి, నాగర్‌కర్నూలు పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు (రూ.20 కోట్ల విలువైన)శంకుస్థాపనలు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపినారు.మధ్యాహ్నం 1.30 గంటలకు నాగర్‌కర్నూలు నుండి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం చేసి సాయంత్రం 4.00 గంటలకు అక్కడికి చేరుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పర్యటన సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రోటోకాల్ అమలు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



# కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఇందిరమ్మ ఇండ్ల పేరు మీద కోట్లాది రూపాయల మట్టి దందా చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్, రెవిన్యూ, మున్సిపాలిటీ, ఇరిగేషన్, మైనింగ్, ఐటిడిఎ అధికారులు కలిసి చేసిన మట్టి దందా, యొక్క అన్ని ఆధారాలను శాటిలైట్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ సేకరించింది. దీనిపైనా బిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ ద్వారా హైకోర్టులో పిల్ దాఖలు చేస్తుంది. కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్ము కొల్లగొట్టినా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారుల పైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతోనే మైనింగ్ దందా.నర్సంపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండతో, పోలీస్ అధికారులు, మైనింగ్ అధికారుల సహకారంతో మైనింగ్ మోరం దండ యదేచ్ఛగా కొనసాగుతున్నది. నర్సంపేట మండలం రాజుపేట ఏజెన్సీ శివారు ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలో మట్టిని తోడి సొమ్ము చేసుకుంటున్నారు.మున్సిపాలిటీ అధికారులు, మైనింగ్ అధికారులు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులకు కూడా ఇందులో వాటాలు ఉన్నాయి. రాత్రంతా ఇతర ప్రాంతాలకు కూడా వందల టిప్పర్ల పురం తరలిస్తూ దందా సాగిస్తున్నారు. పిశాచట్టం వన్ ఆఫ్ సెవెన్ టీ చట్టాలకు తూట్లు పొడుస్తూ అధికార పార్టీ నాయకులు దందా కొనసాగిస్తున్నారు. ఒకే సిండికేట్ ద్వారానే జరగాలని చెప్పి మిగతా వాళ్లను మనం తరలించకుండా బెదిరింపులకు పాల్పడుతున్నార. దాడులు చేయడం, మహిళలను కొట్టడం, దూషించడం, పోలీసులు బెదిరించడం చేస్తున్నారు. దామెర చెరువులో లోతుగా మట్టి తవ్వడం వల్ల ఊటలు వచ్చి భవిష్యత్తులో మెడికల్ కళాశాలకు సమస్య ఉంది అని ఎన్ఐఏ అధికారులు చెప్పినప్పటికీ పట్టించుకునే నాధుడే లేదు,నిబంధనల ప్రకారం ఎంత లోతు,ఎంత వెడల్పు తీసినటువంటి వివరాల సేకరణ కూడా చేయడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తవ్వుతున్నారు. దీనిపై ప్రత్యేక విచారణ జరగాలని, ఈ విచారణ ప్రభుత్వానికి ఎన్ని చెప్పినా వాళ్ళ పట్టించుకోవడం లేదు.నర్సంపేటలో దొంగలు, చీకటి కలిసి దోపిడి అరాచకాలకు తెలియజేయడంతో వీరి ఆగడాలను అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. హైకోర్టులో వీళ్ళందరి పైన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ద్వారా ఆధారాలతో పిల్ దాఖలు చేయనున్నాం.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఖానాపూర్ మాజీ ఎంపీపీ, జిల్లా నాయకులు,పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్లు,బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది బిఆర్ఎస్ తీరు

- నల్లబెల్లిలో భూకబ్జాల సంస్కృతి తెచ్చింది మీరే
- ప్రభుత్వ భూములను కాపాడే పోరాటంలో చిత్తశుద్ధి నిరూపించుకోండి
- బిఆర్ఎస్ నేతలపై మండల కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ధ్వజం



**నల్లబెల్లి, జనవరి 18( ప్రజా జ్యోతి) :** గత పదేళ్లలో నల్లబెల్లి మండలంలో భూకబ్జాల సంస్కృతిని పెంచి పోషించిన బిఆర్ఎస్ నాయకులు, నేడు పత్రికా సమావేశాల్లో నీతులు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకే పరిమితమైన నయీం నేర సామ్రాజ్య సంస్కృతిని నల్లబెల్లి మండలానికి పరిచయం చేసిన నీచ చరిత్ర బిఆర్ఎస్ నాయకులదని దుయ్యబట్టారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు పరిమితమైన భూ కబ్జాలను కుగ్రామాలకు సైతం విస్తరించిన ఘనత వారిదేనని ఎద్దేవా చేశారు. అధికారులను భయభ్రాంతులకు గురిచేసి, రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడి ప్రజా ప్రయోజనాలకు వాడాలని కాంగ్రెస్ పోరాడుతుంటే, సామాన్యులను ముంచిన దొంగలను కాపాడేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నాయకత్వంలోని బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించడం సిగ్గుచేటు అని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇప్పటికైనా భూ కబ్జాదారుల పక్షాన ఉంటారా లేక ప్రభుత్వ ఆస్తులను కాపాడతారా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.?అమాయక ప్రజలకు ఎస్సారెస్పీ భూములను విక్రయించిన దొంగలకు శిక్ష పడేలా చొరవ తీసుకోవాలని కోరారు. తాము పోరాట నాయకులం అని చెప్పుకునే వారు, నల్లబెల్లిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను విముక్తి చేసే పోరాటంలో అండగా నిలిచి తమ చిత్తశుద్ధిని, పోరాట నైపుణ్యాన్ని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు ప్రతాప్ సింగ్, మాలోతు చరణ్ సింగ్, దుంపల ఇంద్రారెడ్డి, పెంతల కొమురా రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వార్డు సభ్యులు మాసంపెల్లి అఖిల్, మామిడి వేణు, బత్తిని మల్లయ్య, త్యాగరాజు, కోల లింగయ్య, వైనాల సారయ్య, కొండి అశోక్, కన్నెబోయిన సురేష్, కోడూరి సిద్దు, పొడిటి పవన్, బ్రహ్మ తేజ, బాబు రావు, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి

**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట గత రిజర్వేషన్లు పాలన నర్సంపేట మున్సిపాలిటీ గత ఎన్నికల (2020) సమయంలో బీసీ మహిళకు రిజర్వ్ చేయబడింది. ఆ సమయంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నుంచి గుంటి రజనీ చైర్‌పర్సన్‌గా ఎన్నికై పూర్తి కాలం బాధ్యతలు నిర్వహించారు. అంతకుముందు 2015లో నగర పంచాయతీగా ఉన్నప్పుడు పాలెల్లి రామచంద్రయ్య, అనంతరం నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ చైర్మన్లుగా పనిచేశారు.

2. మున్సిపాలిటీ విస్తరణ – కొత్త సమీకరణాలు

ఇటీవల ప్రభుత్వం నర్సంపేట మున్సిపాలిటీని భారీగా విస్తరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విలీన గ్రామాలు:మాదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం,ముగ్దుమ్ పురం, రాజపల్లె,ముత్తోజిపేట, రాజుపేట,రాములు నాయక్ తండా,పర్శ నాయక్ తండా వంటి 9 గ్రామాలు మున్సిపాలిటీలో చేరాయి. వార్డుల పెంపు:గతంలో 24 వార్డులు ఉండగా, తాజా విస్తరణతో వార్డుల సంఖ్య 30కి పెరిగింది. జనాభా కూడా 60 వేల మార్కును దాటడంతో ఇది గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయ్యే అవకాశం ఉంది.

**3.ప్రస్తుత రిజర్వేషన్ల ఉత్కంఠ :** వచ్చే ఎన్నికల కోసం నర్సంపేట చైర్మన్ పదవి ఏ వర్గానికి దక్కుతుందనే దానిపై చర్చ జోరుగా సాగుతోంది. గతంలో బీసీ మహిళ, జనరల్ మహిళా కోటాలో పదవులు దక్కాయి.ఈసారి బీసీ జనరల్ లేదా ఎస్సీ సామాజిక వర్గానికి చైర్మన్ పీఠం దక్కవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఎస్టీ జనరల్‌కు రిజర్వ్ కావడంతో, నర్సంపేట నియోజకవర్గ నేతలు ఆ పదవిపై కూడా కన్నేశారు.

**4.రాజకీయ పార్టీల వ్యూహాలు :** నర్సంపేటలో ప్రధానంగా కాంగ్రెస్ బీఆర్ఎస్ మధ్యే హోరాహోరీ పోరు కనిపిస్తోంది.

**కాంగ్రెస్ :** ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. ప్రభుత్వం చేపట్టిన విలీన ప్రక్రియ తమకు కలిసి వస్తుందని ఆ పార్టీ నమ్ముతోంది.

**బీఆర్ఎస్ :** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సన్నద్ధమవుతున్నాయి. గత పాలనలో చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

**బీజేపీ :** గతంతో పోలిస్తే బలం పెంచుకున్న బీజేపీ, ఈసారి కింగ్ మేకర్ పాత్ర పోషించాలని చూస్తోంది.

నర్సంపేటలో కొత్తగా చేరిన గ్రామాల ఓటర్లు మున్సిపల్ ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా మారబోతున్నారు. రిజర్వేషన్ల అధికారిక ప్రకటన వెలువడగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం కానుంది.



# అభివృద్ధికి అడ్డుపడుతున్న ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబు

**ఏటూర్ నాగారం జనవరి 18 ప్రజాజ్యోతి :** జరుగుతున్న సైడ్ డ్రైన్ పనులకు అడ్డుపడి జేసిబితో దౌర్జన్యముగా పూడ్చి వేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్‌గా గెలిచిన నేల రోజులకే నిరుపేద వాడాలలో జరగవలసిన అభివృద్ధికి అడ్డుపడటం ఏంటి. ఏటూరునాగారం ప్రజలు ఒక్కసారి ఆలోచించండి. మండల కాంగ్రెస్ నాయకులు చిటమట రఘు అన్నారు. ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ఆదివారం ఆయన స్థానిక పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తమరు కొంతకాలంగా ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు.అప్పుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు కేటీఆర్ ఐటీ మంత్రిగా ఉన్నారు.ఎర్రవెల్లి దయాకర్ రావు పంచాయతీరాజ్ శాఖమంత్రి గా ఉన్నారు.సత్యవతి రాథోడ్ గిరిజన శాఖ మంత్రిగా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నారు.ఎంపీ కవిత ఉన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా సత్యవతి రాథోడ్ ఉన్నారు. కేసీఆర్ సీఎం మీ చుట్టమే బాబాయ్ కెటిఆర్ని అన్నా అంటారని, ఎర్రబెల్లి దయాకర్ రావు ని అన్న అంటారని నాటి నుండి వీళ్ళందరూ మీ చుట్టాలే కదా.ఏటూరునాగారంలో తమరి ఇంటికి వచ్చిపోయిన మంత్రులు చాలా మంది ఉన్నారు. ఆ రోజు కూడా తమరి ఇంటి వద్ద చాలా బురదగా ఉన్నప్పుడు మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు సత్యవతి రాథోడ్ తమరి ఇంటికి వచ్చినారు. ఆరోజు అభివృద్ధి చేయాలనేది ఆలోచన రాలేదా మీకు జడ్పీటీసీగా కుసుమ జగదీష్ని గెలిపిస్తే మేము అధికారంలో ఉన్నాము అందరూ నా చుట్టాలు 100 కోట్ల రూపాయలు తెచ్చి ఏటూరునాగారశీ గ్రామాని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేసి ఓట్లు వేయించుకున్నది మీరు కాదని అడుగుతున్నాము. అప్పుడు ఏటూరునాగారశీ అన్ని విధాల అభివృద్ధి చేస్తాననే ఆలోచన తమరికి రాలేదని, గ్రామంలో రోడ్లు సైడ్ డ్రైన్ లేదు అనే విషయాన్ని మీ టిఆర్ఎస్ ప్రభుత్వశీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రుల దృష్టికి తీసుకుపోయి సీసీ రోడ్లు. సైడ్ డ్రైన్ ఎందుకు మంజూరు చేయించలేదని అడుగుచున్నాము అప్పుడు లేని ప్రేమను ఇప్పుడు చూపిస్తున్నది ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాకా సీతక్క మంత్రి అయ్యాక రెండున్నర సంవత్సరాలలో మంత్రి సీతక్క చొరవతో వందల కోట్ల రూపాయలతో ఏటూరునాగారశీ అభివృద్ధి చేసి చూపించాము. సెంటర్ లైటింగ్ సిస్టం, బస్సు డిపో మంజూరు చేయడం జరిగింది. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో, ఎస్సీ సబ్ ప్లాన్ లోలో సీసీ డ్రైనేజీ సిసి రోడ్లు. 15 కోట్ల సి సి రోడ్డు సైడ్ డ్రైన్ చేయించడం దేవుళ్ళ గుడులకు, మసీదులకు, ఈద్గలకు, ఖాబరస్తాన్, చర్చిలకు, పాఠశాలలకు, వైద్యశాల, కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినాము. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు శనివారం ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్న హామీలు ఏమైందని మాట్లాడుతున్నారు. లక్ష్మణ్ బాబు మీరు 10 సంవత్సరాల అధికారంలో ఉండి మీరు చేసింది ఏమిలేదు. మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చింద అని అడుగుతున్నాము. బంగారు తెలంగాణ అన్నారు ఏమైంది. ఇంటికో ఉద్యోగం అన్నారు ఏమైంది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానన్నారు ఏమైంది. దళితులకు 3ఎకరాల భూమి ఇస్తా అన్నారు ఏమైంది. రైతు రుణమాఫీ అన్నారు చేసినారా ఏమైంది. కేజీ టు కేజీ ఉచిత విద్య అన్నారు ఏమైంది.కాంట్రాక్టు ఉద్యోగాలన్నీ పర్మినెంట్ చేస్తానన్నారు ఏమైంది నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీరుస్తానన్నారు ఏమైంది.గ్రామ జ్యోతి ఏమైంది మన ఊరు మన ప్రణాళిక ఎటు పోయింది.దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను అన్నారు ఏమైంది బాబు తెలంగాణ రాష్ట్రం 17వేల కోట్ల మిగులు బడ్జెట్తో దేశంలోనే రెండోవ ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ చేతిలో పెడితే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిండు. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం.ఉచిత బస్సు ప్రయాణం. 200యూనిట్ల కరెంటు ఫ్రీ,2 లక్షల రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డుల పంపిణీ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ హెల్త్ ఇన్సూరెన్స్, విద్యా, వైద్యం ప్రజలకు అందుబాటులకు తెచ్చాం,మహిళలకు వడ్డీ లేని రుణాలు,251కోట్ల రూపాయిలతో మేడారాన్ని అభివృద్ధి చేశాం, తెలంగాణ ప్రజలందరూ చూస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు

# పట్టణ సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను గెలిపించాలి

## పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలబడే ఎంసిపిఐ (యు) అభ్యర్థులను ఆదరించాలి



**నర్సంపేట జనవరి 18 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణ సమస్యలపై అవగాహన పరిష్కరించాలని పట్టుదల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను ఆదరించాలని ఈ క్రమం లో ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించా లని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపుని చ్చారు. నర్సంపేట పట్టణ పరిధిలోని 4,17, 19, 20 వార్డుల ఎంసిపిఐ (యు) ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించిన అందుకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న పట్టించుకునే నాధుడే లేదని ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయి తప్ప అర్హులకు చెందడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన పరిష్కరించాలని చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా ఎన్నుకోవాలని ఈ క్రమంలో ఎంసిపిఐయు పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎంసిపిఐ (యు) అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పట్టణ నాయకులు మోటం సురేష్ గడ్డం స్వరూప రామగిరి యాదగిరి ఈర్ల రాజు గడ్డం పవన్ కళ్యాణ్,బంగారు సందీప్, చామంతుల రాములు, మేడిద ప్రమీల కుక్కల పద్మ రాజు రమేష్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈవీ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు




**హనుమకొండ జిల్లా ప్రతినిధి జనవరి 18, (ప్రజా జ్యోతి) :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఈవీ శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాసేవలో ఈవీ శ్రీనివాస్ విశేషమైన కృషి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిల్లా రమణ రెడ్డి, జీడబ్ల్యూఎంసీ కార్పొరేటర్ రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సృజన్, న్యాయవాది అజయ్ కుమార్, మునిగంటి విష్ణువర్ధన్ , తాయిలాల రమణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఇ.వి. శ్రీనివాస్ రావు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం






**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 18, (ప్రజా జ్యోతి) :** రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు 57వ పుట్టినరోజు సందర్భంగా హనుమకొండ సుబేదారి లోని రెడ్ క్రాస్ సొసైటీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్ రామ్ రెడ్డి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ పి.విజయ చందర్ రెడ్డి హాజరై ఇ.వి. శ్రీనివాస్ రావును సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలలో ఇ.వి. శ్రీనివాస్ రావు రాష్ట్రవ్యాప్తంగా విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ శుభసందర్భాల్లో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, సేవా సంస్థల నాయకులు, పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో బిఆర్ఎస్ సమావేశం





**పరకాల,జనవరి 18, (ప్రజా జ్యోతి) :** పరకాల పట్టణ అభివృద్ధి ప్రదాత నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు 14వ వార్డు ఇంచార్జి ముఖ్య అతిధులు జాకీర్ అలీ, మరియు స్థానిక వార్డు అధ్యక్షులు బండి వెంకటేష్‌ల అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాకీర్ అలీ మాట్లాడుతూ పార్టీ అధిష్టాన నిర్ణయనికి కట్టుబడి త్వరలో జరగబోయే కౌన్సిలర్ ఎలక్షన్లో ఏ అభ్యర్థి నిలబెట్టిన నాయకులు, కార్యకర్తలు, అందరం కలిసికట్టుగా పనిచేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, ఒగ్లాపూర్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, కొత్తగట్టు మాజీ సర్పంచ్ నరేష్, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్సుద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియాబానీ, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు, రైతు కమిటీ నాయకులు దగ్గు రాజేశ్వరరావు, ఎండి ఉమర్, ఖలీం, మంజుర్, శివుడు, మహిళా కమిటీ నాయకురాళ్లు గందే అనిత,ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి వాణి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఎర్రజెండా అంకురార్పణ


## – ఖమ్మం సభకు బస్సులో తరలివెళ్లిన సీపీఐ శ్రేణులు




**నల్లబెల్లి, జనవరి 18 (ప్రజా జ్యోతి) :** సీపీఐ వందేళ్ల ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు నల్లబెల్లి మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. సీపీఐ జిల్లా, మండల నాయకులు చింతకింది కుమారస్వామి, కడియాల క్రాంతి కుమార్, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రం నుంచి సుమారు 50 మంది కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేక బస్సులో ఖమ్మం బయలుదేరారు.నల్లబెల్లి మండల రాజకీయ చరిత్రలో ఇదొక కీలక పరిణామంగా విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో సీపీఎం, ఆపై ఎంసీపీఐ (ప్రజాపంథా), పీపుల్స్ వార్ వంటి మిలిటెంట్ గ్రూపుల ప్రభావం ఉన్న ఈ ప్రాంతంలో, తొలిసారిగా సీపీఐ పార్టీ తరపున ఇంత పెద్ద ఎత్తున కార్యకర్తలు ఖమ్మం సభకు కదలడం విశేషం. దీంతో మండలంలో సీపీఐ పార్టీకి బలమైన పునాది పడిందని (అంకురార్పణ జరిగిందని) స్థానికులు చర్చించుకుంటున్నారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి తనదైన శైలిలో అందరినీ సమన్వయం చేస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. తానొవ్వక, ఇతరుల నొప్పించక అన్న రీతిలో అన్ని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలు, యువత కార్మికులతో సఖ్యతగా ఉంటూ ఎటువంటి అభ్యంతరాలు లేకుండా ఈ జన సమీకరణ చేపట్టారు. సాధారణంగా అధికార పార్టీలకే జన సమీకరణ కష్టతరంగా మారుతున్న తరుణంలో.ఎటువంటి ఆర్భాటాలు, ప్రలోభాలు లేకుండా సొంత ఖర్చులతో కార్యకర్తలు కదలడం కుమారస్వామి పనితీరుకు నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్

## – టిడిపి నర్సంపేట ఇన్చార్జ్ అడప నర్సింహారావు




**నర్సంపేట జనవరి 18 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నర్సంపేట ఇంచార్జ్ అడప నర్సింగరావు మాట్లాడుతూ రాజకీయాల్లో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు అలాగే వెనుకబడిన వర్గాల వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు,రెండు రూపాయలకు కిలో బియ్యం ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు.తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.29- 3- 1982 హైదరాబాదు నగరంలో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ నామకరణం చేసినాడు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం మీరు వేసిన బాటనే రేపటి చరిత్రకు దారి. తెలుగు జాతి ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొక్కు జంపయ్య అల్లాడి వెంకట్ నారాయణ పంచమర్తి రామారావు తోట వెంకన్న చందు కొంగర నాగేశ్వరరావు కుర్ర రాజు సెంచరావు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**భువనగిరి,జనవరి 18(ప్రజాజ్యోతి):**
ప్రజాజ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ ఐకాన్ మొహమ్మద్ అబ్దుల్ సమీ, మోర నర్సిరెడ్డి



ల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజాన్ని నిర్భయంగా ప్రత్యేక వార్తా కథనాలను ప్రచురిస్తున్న దమ్మున్న దినపత్రిక ప్రజాజ్యోతి అని అన్నారు. అదే విధంగా ప్రజలకు ఎటువంటి ఆపద ఉన్నా, ప్రజల సమస్యలు పరిష్కారం కాకున్నా ప్రజా జ్యోతి దినపత్రిక, మీడియా ఛానెల్ ను ఆశ్రయించడంతో వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలను ప్రజా జ్యోతి ద్వారా పరిష్కారం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ప్రజలతో రాజకీయ నాయకులతో, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారుల తో సత్సంబంధాలు కలిగిన ప్రజాజ్యోతి దినపత్రిక ముమ్ముందు ప్రజలకు సంబందించి అనేక వార్తా కథనాలను ప్రచురించాలని కోరుతూ జర్నలిస్ట్ ఎండీ ఇంతియాజ్, ఎండీ ఇస్తి యాక్ అహ్మద్ లను అభినందించారు ఇలాంటి పత్రికకు ఎప్పుడు మా సహకారం ఉంటుందని వారు తెలిపారు.

## తెలుగు జాతికే గర్వకారణం ఎన్టీఆర్

**కోదాడ పట్టణ తెదేపా అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు**

**తెదేపా ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి**

కోదాడ టౌన్ ,జనవరి 18 (ప్రజాజ్యోతి):
తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని శనివారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు





ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడా హాక్ కమిటీ సభ్యుడు ఓరుగంటి ప్రభాకర్ పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల్లో రాజ్యాధికారానికి పెద్ద పీట వేసి పేద ప్రజలకు అనేక సంక్షేమ ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషియాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ఏటుకూరి రామారావు, సీనియర్ నాయకుడు మాజీ పట్టణ అధ్యక్షుడు గుళ్లపల్లి సురేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు, మోతే మండల పార్టీ అధ్యక్షులు కోడె వాసు, ఏటుకూరి సురేష్, కోదాడ రేవంత్ రెడ్డి, సైదయ్య గౌడ్, కొదటి గురవయ్య, గంధం రామకృష్ణ, ముంద్ర రవికుమార్, షేక్ హబీబ్, ఏడుకొండలు, బాబా షర్ఫుద్దీన్, సజ్జ రామ్మోహన్, వనపర్తి నాగేశ్వరరావు, కొత్త రాంబాబు, చావ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన క్లాస్మేట్స్

**గ్రామ అభివృద్ధిలో క్లాస్మేట్స్ భాగస్వాములు కావాలి**

**సర్పంచ్ దున్న శ్రీనివాస్ సూచన**

**నడిగూడెం, జనవరి 18, ప్రజాజ్యోతి:**
నడిగూడెం గ్రామాభివృద్ధికి క్లాస్మేట్స్ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు .శ్రీ కొల్లు పాపాయి చౌదరి జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం నందు 1988 -89 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వా విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాలలో గుండు విజయరామరాజు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో నడిగూడెం గ్రామ సర్పంచ్ ఎన్నికైన దున్నా శ్రీనివాస్ స్వర్ణ దంపతులను పూలమాలలు, శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలలో క్లాస్మేట్స్ నన్ను సన్మానించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది, సన్మానించిన క్లాస్మేట్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.క్లాస్మేట్స్ అందరూ సహాయ, సహకారాలు అందిస్తూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శకుంతల,కొండలమ్మ, సైదావతి,రజియా గురువారెడ్డి,ఉపేందర్, ఆనంద భాస్కర్, రియాజ్,వెంకటరమణ, రమేష్, సురేందర్ రెడ్డి, లోకోష్,బాలాజీ,మహమ్మద్ ముజీబ్, నరసింహారావు, గురుస్వామి, ఇస్మాయిల్,లింగయ్య, సత్యనారాయణ,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# క్రీడాజ్యోతి వెంపటి పాఠశాల

### వెంపటి పాఠశాల నుంచే రాష్ట్ర క్రీడా పాఠశాలకు ప్రతిభావంతుల పయనం!

### ప్రతి సంవత్సరం క్రీడా పాఠశాలకు ఎంపికవుతున్న చిన్నారులు

తుంగతుర్తి, జనవరి 18(ప్రజాజ్యోతి):
వెంపటి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరోసారి తన ప్రతిభను రాష్ట్ర స్థాయిలో నిరూపించింది.తెలంగాణ క్రీడ ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండ బాలసముద్రం జేఎన్ఎస్ ఆవరణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు 2025- 26 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగవ తరగతి ప్రవేశానికి



మండల పరిధిలోని వెంపటి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు గౌరు అక్షయ్ కుమార్, చిర్ర కీర్తన ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణం అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట రామనరసమ్మ అన్నారు. ఈ మేరకు విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించి మెమొంటో అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట



రామనరసమ్మ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా క్రీడా పాఠశాలలకు విద్యార్థులు ఎంపికవుతూ రావడం వెంపటి పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోందన్నారు. క్రీడా పాఠశాలలో ఒకే దగ్గర పాఠాలు,క్రీడా నైపుణ్యం శిక్షణ ఉంటుందని,11 రకాల క్రీడాంశాలలో శిక్షణ ఇస్తారని అన్నారు.క్రీడలతో పాటు విద్యలోనూ సమతుల్య శిక్షణ అందిస్తున్న ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఈ విజయానికి మూలకారణమని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో రాష్ట్రం, దేశ స్థాయిలో పేరు తెచ్చే క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్, గుండ్ల ఆంజనేయులు, బండారు భవాని, మిట్ట గడుపుల విక్రం, మాలోతు కృష్ణ, రామణ బోయిన మౌనిక, అబ్బ గాని మంజుల, శీలోజు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పెట్టుబడిదారుల పాలనకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం

**కార్మిక వ్యతిరేక బిల్లులు రద్దు చేయాలి**

**భువనగిరి బహిరంగ సభను జయప్రదం చేయండి**

**రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా**

**ఐక్య పోరాటానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు**

మోత్కూరు జనవరి 18 (ప్రజాజ్యోతి)
తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తీవ్రంగా విమర్శించారు. లేబర్ కోడ్స్, జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రేపు భువనగిరిలో నిర్వహించే బహిరంగ సభను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం రాత్రి జరిగింది. ఈ సభలో మాట్లాడిన నర్సింహ్మా, పార్లమెంటులో బలం ఉందని ఏకపక్షంగా తీసుకొచ్చిన చట్టాలు అమలైతే కార్మికుల హక్కులు, సంక్షేమాలు దెబ్బతింటాయని హెచ్చరించారు.
ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, విద్యుత్ ప్రైవేటీకరణతో రైతాంగంపై భారాలు పెరుగుతాయని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు పేదల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేదలు, కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలపై భారాలు మోస్తోందని సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన "కార్మిక--కర్షక పోరుయాత్ర" మోత్కూర్ పట్టణానికి చేరుకున్న సందర్భంగా స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద సభ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈనెల 19న నిర్వహించే నిరసన సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నేతలు పిలుపునిచ్చారు.

# రోడ్డును పునరుద్ధరించాలి

ఆలేరు, జనవరి 18(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం రైల్వే గేటు నుండి పెంబర్తి




రైల్వే అండర్ పాస్ బ్రిడ్జ్ వరకు ఆర్ అండ్ బి టి రోడ్డు నిర్మాణం కొరకు ఆదివారం నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు నిరసన దీక్షలో మాట్లాడుతూ గుండ్లగూడ రైల్వే గేట్ నుంచి పెంబర్తి రైల్వే గేట్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు గుంతల మయంగా మారి వారం రోజులలో ఒక ప్రమాదం జరుగుతుంది వర్షాకాలంలో మాత్రం రోడ్డుపై వెళ్లడం చాలా కష్టం అవుతుంది గుంతలు ఏర్పడడం లేదు నీళ్లు నిలవడం మూలంగా గత 15 సంవత్సరాల నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం జరిగి నుంచి ఈ రోడ్డును పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ రోడ్డు గుండ్లగూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాలకు అనుసంధానమై ఉండడం మూలంగా ప్రతిరోజు ఈ రోడ్డుపై వెళ్లడం చాలా ఇబ్బందికరంగా ఉంది. పై నాలుగు గ్రామాల ప్రజలు దాదాపు 8,000 మంది ఆలేరుకు జనగామకు హాస్పటల్ కు మరియు నిత్యవసరాల కోసం గాని వెళ్లడానికి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కాలేజీకి వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు . మరియు గుండ్లగూడెం రైల్వే గేటు మూలంగా రైల్ గేటు పడిందంటే మూడు రైళ్లు వెళ్లే వరకు దాదాపు 20 నిమిషాల సమయం బట్టి ఆలేరుకు రావడానికి చాలా ఇబ్బందిగా ఉంది కావున రైల్వే గేటు స్థానంలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించాలని ఈ గేటు బారి నుండి ఈ నాలుగు గ్రామాల ప్రజలను విముక్తి చేయాలని తెలిపారు బీటీ రోడ్డు పునర్నిర్మాణం అయ్యేవరకు ప్రతి గ్రామం నుండి ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.రేపు నిరసన తెలపడానికి గుండ్లగూడెం శివలాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా అఖిలపక్షం నాయకులు గ్రామ పెద్దలు ప్రముఖులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ లంబాడాకుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ అశోక్ నాయక్ ,మాజీ ఎంపిటిసి పిక్క శ్రీనివాస్ , సర్పంచ్ ఏసీ రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్లు రాజు నాయక్ ,రవి నాయక్, గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు శ్రీ రామ్ నాయక్ ,బింగి నరేష్ ,మాడ్పు సంతోష్ ,లక్కాకుల పెంటయ్య ,ఇసాక్ ,కిరణ్ నాయక్ ,రాష్మి నాయక్ ,రవి, సంతోష్ ,నరేష్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై కారు బోల్తా..

**కారులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలు**

**అంబులెన్సులో ఆసుపత్రికి తరలింపు..**

**కోదాడ ద్వారకుంట వద్ద ఘటన**

కోదాడ రూరల్, జనవరి 18(ప్రజాజ్యోతి):



కోదాడ మండల పరిధిలోని ద్వారకుంట గ్రామం వద్ద జాతీయ రహదారి పై సంక్రాంతి పండుగ ముగించుకొని విజయవాడ నుంచి తిరుగు ప్రయాణంలో హైదరాబాదు వెళ్తున్న సందర్భంగా రోడ్డుపై ట్రాఫిక్ అధికంగా ఉండడంతో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలోకి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడటంతో పెద్ద పెను ప్రమాదం తప్పింది. గాయపడిన వారిని వెంటనే



అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆలేరుకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

**బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే ఆలేరు అభివృద్ధి**

**అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా తట్టడు మన్ను తీయలేదు**

**మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డిసిసిబి మాజీ చైర్మన్ మహేందర్ రెడ్డి విమర్శ**

ఆలేరు, జనవరి 18(ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆలేరు నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కండ్లకు కట్టినట్టు కనిపిస్తుందని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో దొంతిరి సోమిరెడ్డి గార్డెన్లో ఏర్పాటుచేసిన



మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే ఆశావాహులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లకు టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆలేరులో తట్టెడు మన్ను కూడా తీయలేదన్నారు. ఆలేరు లో కోటి రూపాయలతో క్యాంప్ ఆఫీస్ నిర్మాణం చేపడితే అందులో కి ఒకరోజు కూడా ఉండి ఓటర్లను స్థానిక ఎమ్మెల్యే కలవ లేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే భూముల సమస్యలు పరిష్కరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చూపించి ఓటు అడగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మాజీ వైస్ చైర్మన్ మోరుగాడి మాధవి వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహన ప్రజాపతి రాజకీయ చైతన్యానికి నాంది

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహణ

మోత్కూరు, జనవరి 1 (ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన కుమ్మరి--శాలివాహన--ప్రజాపతి కులానికి చెందిన సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధుల



గౌరవార్థం తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు ఘనంగా జరిగింది. హైదరాబాద్ నగరంలోని నాగోల్ అల్కాపురి -- స్వాగత్ గ్రాండ్ హోటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పనకబండ గ్రామం ఉపసర్పంచ్ రాధారపు మల్లేశం, దాచారం గ్రామం వార్డ్ మెంబర్ మారుపాకల నరేష్, చేతరాశి దయాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజరాత్ బీజేపీ ఎంపీ దినేష్ భాయ్ అన్నవాడియ, ఉత్తరప్రదేశ్ బీజేపీ మంత్రి దారంవీర్ ప్రజాపతి, కర్ణాటక -- అఖిల భారత కుంభర మహాసభ నేషనల్ ప్రెసిడెంట్ శివకుమార్ చౌడశెట్టి, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ నాయకులు నిడిగొండ నరేష్, అతిథులుగా హాజరై, ప్రజాప్రతినిధులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సదస్సు ద్వారా కుమ్మరి--శాలివాహన--ప్రజాపతి సమాజంలో రాజకీయ చైతన్యం మరింత బలపడాలని, భవిష్యత్‌లో సమాజానికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి

ఆలేరు, జనవరి 18(ప్రజాజ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని స్థానిక రైల్వే గేటు వద్ద టిడిపి మండల అధ్యక్షుడు మల్ రెడ్డి సామిరెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భోగ సంతోష్ , వడ్డేమాన్ వెంకటేష్, కుడికల రాహుల్, తదితరు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి మహిపాల్ రెడ్డి వర్ధంతి

- నివాళ్లు అర్పించిన కుటుంబసభ్యులు




**కమ్మర్‌పల్లి జనవరి 18,ప్రజా జ్యోతి.** మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి సందర్బంగా ఆదివారం రోజున కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామంలో వున్న సమాధి వద్ద అయన సతీమణి మాజీ ఏం ఎల్ ఏ అన్నపూర్ణ అమ్మ, కుటుంబసభ్యులు పూల మల వేసి నివాళిళ్ళు అర్పించారు. అనంతరం ఆర్మూర్ మామిడిపల్లి చౌరస్తా లో గల వారి విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ రెడ్డి మరియు బాల్కొండ నియోజకవర్గ కన్వీనర్ మల్కన్న గారి మోహనరెడ్డి , జిల్లా కార్యదర్శి జి నర్సారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, అన్ని మండలం అధ్యక్షులు కమ్మరపల్లి బి జె పి మండల పార్టీ అధ్యక్షులు బద్దం రమేష్ రెడ్డి మరియు మండల ప్రధాన కార్యదర్శి సోమా నరేష్ మండల ఉ ప అధ్యక్షులు సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోర్తాడ్ ఆలయంలో అధ్యయనోత్సవాలు



**మోర్తాడ్ జనవరి 18(ప్రజా జ్యోతి)** అత్యంత పురాతనమైన మోర్తాడ్ లోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. వైష్ణవ ఆలయాల్లో ప్రతీ యేటా నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అధ్యయనోత్సవాలు నిర్వహించడం సాంప్రదాయం. తిరువాయిమొడి పాశురాలను మూడు రోజుల పాటు అనుసందిస్తారు. ఆలయ అర్చకులు ప్రవీణ్ చార్యుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలలో అధ్యాపకుడు శిరశినహాల్ శ్రీనివాస మూర్తి పాశు రాలను అనుసందిస్తున్నారు. సోమవారం రాత్రి జరిగే పరమ పధోత్సవంతో అధ్యయనోత్సవాలు ముగిస్తాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

# రిజర్వేషన్లతో అయోమయంలో ఆశవహులు

- గతవార్డు లను కోల్పోయిన తాజా మాజీలు
- పక్కవార్డులలో పోటీకి సిట్లపై కర్చీఫ్‌లు
- పోటీదారులకు తలనొప్పిగా మారిన రిజర్వేషన్
- మొదలైన బేరసరాలు బుజ్జగింపులు
- బిఫామ్ రాకుంటే ఇండిపెండెంట్‌కు సై




**ఆర్మూర్,జనవరి 18(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వార్డులనుసిద్ధం చేసుకున్నా ఆశవహులు ప్రకటంచిన రిజర్వేషన్ లతో ఒక్కసారి అవక్కాయ్యారు.మాకే అనుకూలంగావస్తాయనుకున్న రిజర్వేషన్ లు మారి పోయే సరికి ఆశవహులు నిరూత్సవానికి లోనయ్యారు. ఎంత ఉహించుకున్నారో అంతలోనే ఆశలు వదులుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ కౌన్సిలర్ కావాలనే తాపత్రయం వెంటాడు తోంది ఏదైతేనేం పక్క వార్డ్‌లో కర్చీప్ వేస్తా అనే ధోరణి లోకి వెళ్లి పక్క వార్డ్ చోట మోట నాయకులను సంప్రదించి బేరసరాలు మొదలు పెట్టారు.కాంగ్రెస్, బీజేపీ, బిఆరచవతీతీచస్ బిఎస్పి, అప్ ఎంఐఎం, జనసేన పార్టీల అభ్యర్థులు పోటీలో ఉండబోతున్నారు. 36 వార్డ్ లలో ఎన్నికల పోటీ మాత్రం ఉండబోతోంది కచ్చిత మైన స్థానాలు ఎవరికీ అనేది ఎన్నికల షెడ్యూల్ రాగానే పార్టీల అభ్యర్తులను ప్రకటిస్తారు. పోటీ చేయడానికి ఇదివరకే అభ్యర్థులు పార్టీలకు దరఖాస్తు పెట్టుకున్నారు. ఏ వార్డ్ ఎవరినేది ఇంకా తెలీది ఉంది ప్రధాన పార్టీల బి ఫామ్ కొరకు కొందరు.ఎంపీ ఎమ్మెల్యే లా పైరవీలు చేస్తున్నారు. టికెట్ పొందే వరకు విశ్రాంతి తీసుకోమని కొందరు పోటీ చేసే నాయకులు చెప్తున్నారు, పార్టీ లా టికెట్ దక్కాకపోతె రెబల్ గా మారి ఇండిపెండెంట్ గా రంగంలో ఉండడానికి సింద్దంగా ఉన్నారు.కొందరు సినీయర్లు .

**ప్రధాన పార్టీలు బిఫామ్‌లు ఇవ్వకుంటే కిలాఫ్**

ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలు ఈసారి ఒక చరిత్ర గా ఉ ండబోతున్నాయి ఏ పార్టీ కూడా పూర్తి గా చైర్మెన్ స్థానాలను గెల్చుకునే అవకాశం అయితే కనపడడంలేదు పార్టీలలో ఉన్న వారే పార్టీ వారినికాదని ఇంకొకరికీ పనిచేసే పన్నగాం అయితే పన్నుతున్నారు.అని కొందరు పార్టీల నాయకులు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే బీజేపీ అధికారకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బిఆరచవతీతీచస్ ముగ్గురు మధ్య ఆర్మూర్ మున్సిపల్ పోరు ఉండబోతుంది చైర్మెన్ గిరి ఎవరికి దక్కుతుందో వేచిచుడాలి.

# విద్యా వ్యవస్థ బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ




**కామారెడ్డి ప్రతినిధి జనవరి 18. (ప్రజాజ్యోతి)** ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలోనే విద్యా రంగానికి పునాదులు పడ్డాయని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని డైరీ టెక్నాలజీ కాలేజీలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ. గత పదేళ్ల పాలనపై విమర్శలు గుప్పించారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో రెండే రెండు డైరీ కాలేజీలు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. అందులో ఒకటి కామారెడ్డిలో కాగా, రెండోది తిరుపతిలో ఏర్పాటైందని తెలిపారు. పశు సంవర్ధక శాఖ మరియు పాల ఉత్పత్తి రంగంలో నిపుణులను తయారు చేయడంలో ఈ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. గత పదేళ్లలో అభివృద్ధి శూన్యం గత పదేళ్ల ప్రభుత్వ పాలనలో విద్యా రంగాన్ని మరియు ఉన్నత విద్యా సంస్థలను పూర్తిగా విస్మరించారని షబ్బీర్ అలీ విమర్శించారు.కామారెడ్డి డైరీ కాలేజీ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఏడాది నుంచే పీజీ కోర్సు ప్రారంభం డైరీ టెక్నాలజీ కాలేజీలో పీజీ (పోస్ట్ గ్రాడ్యుయేషన్) కోర్సును తీసుకురావడానికి ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారు.రాబోయే విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకుంటామని స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల కల్పన కళాశాల ఆవరణలో విద్యార్థులకు, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా రూ. 35 లక్షలతో సిసి రోడ్ల పనులకు శ్రీకారం చుట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో కళాశాలను అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకే కృషి చేస్తుంది. కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాలను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన విద్యా సంస్థగా తీర్చిదిద్దుతాం అని మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.

# నూతన పాలకవర్గానికి సన్మానం



**కమ్మర్‌పల్లి జనవరి 18,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని శనివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ కంపదండి అశోక్,ఉప సర్పంచ్ లింగాల శశిధర్ లతో పాటు వార్డు సభ్యులు బరిసి సురేష్,చిడబోయిన మధు,రసకొండ దేవేందర్,మామిడి ఆమని,ఈర్నాల లక్ష్మి,రాథోడ్ జ్యోతి సీసీ అలేఖ్య, సన్మానించారు. గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ,తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ,నాగపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు బట్టు బాలహంస,కంపదండి మాధవి,రావుట్ల లత,అచ్చ గంగాజల,మామిడి ఆమని, వివోఏ సుభాష్, పాల్గొన్నారు.

# పేదలకు ఆహార ధాన్యలు పంపిణీ



**ఆర్మూర్,జనవరి 18(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఆధ్వర్యములో ఆర్మూర్ లోని జిరాయత్ నగర్ లోగల విద్యా హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన “అవ్వకు బువ్వ” కార్యక్రమములో ప్రతి నెలలో భాగంగా అతి నిరుపేద వృద్దులకు ఒక్కొక్కరికి 5 కిలోల చొప్పున ఉచితంగా బియ్యం పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా దాదాపు 63 మంది పేదవృద్దులకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ ఖాందేష్ మాట్లాడుతూ అవ్వకు బువ్వ కార్యక్రమం ద్వారా అతినిరుపేద వృద్దుల ఆకలి తీర్చడానికి తమవంతు కృషి చేస్తున్నాం. రక్షా స్వచ్ఛంధ సేవా సంస్థ తరపున రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. త్వరలో హెల్త్ క్యాంపు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉ పాధ్యక్షులు జిందం నరహరి, ఎస్ జి శ్రీకాంత్, కోశాధికారి గొనె శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శులు డి ఆర్ బేతు గంగాధర్, తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, సభ్యులు మక్కల సాయినాథ్, గోక శరత్, నరేశ్, ఖాడే శ్రీనివాస్, విష్ణు, చైతన్య, మహేష్, రాజశేఖర్, కళ్యాణ్, మేతాబ్ సింగ్, రాజేష్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్రస్థాయిలో ఇద్దరు విద్యార్థులకు బంగారు పతకాలు

- జనగామ గ్రామానికి గర్వకారణం




**బిబిపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 18** బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు డాకురు నిక్షిత, కుమ్మరి ధనుష్ కుమార్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ కరాటే సెలక్షన్స్ లో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారు. ఈ విజయంతో వారు వచ్చే ఏప్రిల్ నెలలో ముంబైలో జరగనున్న నేషనల్ లెవెల్ పోటీలకు ఎంపికయ్యారని గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. విద్యార్థుల ఈ ఘన విజయంలో కోచ్ లు కేకే స్వామి, కోచ్ చింటూ వారి శిక్షణ కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. జనగామ గ్రామం పేరు రాష్ట్రస్థాయిలో వెలుగొందేలా చేసిన విద్యార్థులను గ్రామస్తులు, క్రీడాభిమానులు అభినందించారు.

# మౌని అమావాస్య సందర్భంగా కోటిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు




**కమ్మర్‌పల్లి జనవరి18, ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలం చౌట్ పల్లి గ్రామ శివారులో స్వయంభుగా వెలిసిన ప్రసిద్ధ కోటిలింగేశ్వర స్వామి ఆలయంలో మౌని అమావాస్య సందర్భంగా ఆదివారం వైభ వోపేత కార్యక్రమాలు గంగా ప్రసాద్ భువన దీక్షితుల ఆధ్వ ర్యంలో నిర్వహించారు. సద్గురు మానవానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో, జగద్గురు శంకరాచార్యుల అనుగ్రహంతో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రాంగణంలోని కోటి లింగాల గుట్ట వద్ద గంగ, గోదావరి పాయలతో నిర్మితమైన కోటి పుష్కరిణిలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం కోటిలింగేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో భక్తుల కమ్మర్ పల్లి మండలం నుంచి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే




**ఎల్లారెడ్డి జనవరి -18 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి గ్రామానికి చెందిన బిఆరచవతీతీచస్ పార్టీ కార్యకర్త బోండ్ల శ్రీనివాస్ శనివారం సాయంత్రం తన పొలంలో ట్రాక్టర్ తో కేజీవిల్ కొట్టే సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి మరణించారు. సమాచారం తెలుసుకున్న ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరై పూల మాల వేసి సంతాపం తెలిపిపారు. తీవ్ర శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట బీఆరచవతీతీచస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 18** బీబీపేట మండలంలోనీ కోనాపూర్ గ్రామంలో ప్రతి రైతుకు గుర్తింపు కార్డు తప్పనిసరి చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి( ూాజుూ)భూపాల్ సంతోష్ రైతులకు సూచించడం జరిగింది. ఈరోజు మండలం కోనాపూర్ గ్రామంలో రైతుకు గుర్తింపు కార్డుల ప్రక్రియ కార్యక్రమం పై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రతి రైతు పట్టాదార్ పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలని సూచించడం జరిగింది వ్యవసాయ శాఖ పథకాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రావాలంటే రైతు గుర్తింపు కార్డు తప్పని సరి చేసుకోవాలని తెలపడం జరిగింది. రైతు వేదికలలో లేదా మీ సేవ కేంద్రాలలో చేసుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేష్,ఉప సర్పంచ్ గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు తరలిన చేర్యాల నాయకులు



చేర్యాల జనవరి 18(ప్రజాజ్యోతి): సీపీఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభ ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్అండ్ బీజీఎన్ ఎస్ఆర్ కళాశాల మైదానంలో జరిగే సిపిఐ వందేళ్ల ఉత్సవాల బహిరంగ సభకు ఆదివారం చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల నుండి వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. భారతదేశ గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల సుదీర్ఘమైన పోరాటాల చరిత్ర సిపిఐ కి మాత్రమే దక్కిందన్నారు. రాబోయే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలను పార్టీని మరింత బలోపేతం చేయడానికి ఈ సభలు ఎంతగానో దోహదపడతాయని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ తెలిపారు. ఈ సభలకు ఐదు లక్షల మంది కార్యకర్తలు, 40 దేశాల అగ్ర నాయకులు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. తరలి వెళ్లిన వారిలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, జంగిలి యాదగిరి, వలబోజు నరసింహాచారి, కత్తుల భాస్కర్ రెడ్డి, నంగి కనకయ్య, సుకోజు రజిత, కత్తుల జానకి, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల ఎల్లయ్య, బంగారు ప్రేమ్ కుమార్, జి. నర్సయ్య, సత్తయ్య, మల్లేశం, నర్సిరెడ్డి, యాదగిరి, శ్రీకాంత్, మహేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా కొన్యాల బాల్ రెడ్డి









ములుగు, జనవరి18 (ప్రజాజ్యోతి) గత సంవత్సరం డిసెంబర్ నెలలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 26 గ్రామపంచాయతీలలో 15 గ్రామపంచాయతీలు కైవసం చేసుకున్న కాంగ్రెస్ సర్పంచ్ల ఫోరాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ ఖాతాలో వేసుకుంది. ఆదివారం ఉదయం గజ్వేల్ మాజీ శాసనసభ్యుడు తూముకుంట నర్సారెడ్డి గృహంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు సమావేశమై ములుగు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా క్షీరసాగర్ గ్రామానికి చెందిన కొన్యాల బాల్ రెడ్డిని అధ్యక్షుడిగా,బస్వాపూర్ గ్రామ సర్పంచ్ షేక్ అక్బర్ ను ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి,గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిశారు మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్ష,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్,వంటిమామిడి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా, మోహన్, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, కృష్ణారెడ్డి, తారక సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లి పాఠశాలకు టీవీ సోలార్ విద్యుత్‌ను ఎంపీ మాధవనేని రఘునందన్ రావు సహకారంతో పాఠశాలకు అందజేత

– గ్రామ సర్పంచ్ రాజా గారి రేణుక రాజ గౌడ్



రాయపోల్, జనవరి 18 (ప్రజాజ్యోతి):- విద్యార్థులకు ఆధునిక బోధన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో పాఠశాలకు టీవీ, సోలార్ విద్యుత్ అందించడం అభినందనీయమైన పరిణామమని వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ రాజా గారి రేణుక పేర్కొన్నారు. ఆదివారం రాయపోలు మండలం వడ్డేపల్లి ఉన్నత పాఠశాలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారి సహకారంతో 96 ఇంచుల టీవీతో పాటు సోలార్ ప్లాంటుకు సంబంధించిన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ రేణుక మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ఈ సహకారం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.సోలార్ విద్యుత్ అందడంతో ఇకపై విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదని, దీంతో విద్యార్థులు డిజిటల్ బోధనను సులభంగా పొందే అవకాశం ఏర్పడిందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోధన సాగితే విద్యార్థుల ప్రతిభ మరింత మెరుగవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల అవసరాలను గుర్తించి టీవీ, సోలార్ ప్లాంటు అందించిన ఎంపీ రఘునందన్ రావు గారికి వడ్డేపల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు కరుణాకర్, నర్సింలు, సీఆర్పీ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దిక్కును కోల్పోయిన కుటుంబానికి ముస్లిం కమిటీ ఆర్థికసాయం

– కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు







నారాయణఖేడ్ జనవరి 18 (ప్రజా జ్యోతి ) మానవత్వంతో దిక్కును కోల్పోయిన ఆర్థికంగా అలమటిస్తున్న కుటుంబానికి నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో వివిధ అవసరాల నిమిత్తం మొత్తం రూ.75 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు కమిటీ అధ్యక్షులు వసీం ఖతీబ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఖేడ్ పట్టణంలోని రౌష్ని పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వసీం ఖతీబ్ మాట్లాడుతూ, విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన షకీర్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం, వివాహ అవసరాల నిమిత్తం రూ.20 వేలతో పాటు వైద్య ఖర్చుల కోసం రూ.5 వేల సహాయం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో కమిటీ ఉపాధ్యక్షులు ఎం.డి. ఫెరోజ్, అక్బర్ ఖాన్, కార్యదర్శి షారుఖ్ ఖాన్, సహాయ కార్యదర్శి ఎం.డి. ఇషాక్ సాబ్, కోశాధికారి ముక్రం ఖాన్, ముజీబ్, ఇమ్రాన్, సలహాదారు ఇస్మాయిల్‌తో పాటు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల తారుమారుతో ఆశావాహుల గగ్గోలు

– ఆరు ఓసి రిజర్వేషన్లు ఎక్కువ మహిళా రిజర్వేషన్లతో పురుష నాయకుల్లో నిరాశ

ప్రజా జ్యోతి రామాయంపేట జనవరి 18 మున్సిపల్ రిజర్వేషన్లు తాము భావించిన టు కోరుకున్నట్టు రాకపోవడంతో రామాయంపేట మున్సిపాలిటీ లోని కౌన్సిలర్ పదవి కోసం ఆశతో ఉన్న ఆశావాహులు వచ్చిన రిజర్వేషన్లను చూసి గగ్గోలుగా అయోమయం అవుతున్నారు గతంలో బీసీ,, ఆన్ రిజర్వు స్థానాల్లో ఎస్సీ ఎస్టీ మహిళ రావడం రామాయంపేట అత్యధిక బీసీ జనాభా ఉండగా ఆరు ఆన్ రిజర్వు స్థానాలు రావడం విసికి మూడు స్థానాల్లో మాత్రమే రిజర్వేషన్ వచ్చింది కొన్ని స్థానాలు తాము అనుకున్నట్టుగా తమకు అనుకూలంగా ఉండే స్థానంలో తారుమారు కావడం కొందరు అభ్యర్థులు తమ స్థానం కోసం వెతుక్కోవడం కనిపిస్తున్నది మొత్తానికి రామాయంపేట మున్సిపల్ రిజర్వేషన్ ఆశావాహులకు అయోమయ స్థితిని ఏర్పించింది

## వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా వుండాలి

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి





తొగుట, జనవరి18 (ప్రజాజ్యోతి) కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరుకుంటున్నామన్నారు. తొగుట మండలం వెంకటరావుపేట గ్రామంలో మాఘ మాసం సందర్భంగా జరుగుతున్న గుట్టకింద శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామన్నారు. గ్రామాల్లో ఉన్న పురాతన ఆలయాల్లో వసతులు పెంచాల్సిన అవసరం ఉందని, ప్రజలు భక్తి శ్రద్ధలతో స్వామిని దర్శించుకుని స్వామి ఆశీస్సులతో సుఖసంతోషాలతో గడపాలని కోరారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమం లో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి, పంది రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన రాములు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు మిద్దె సంతోష్, బెజ్జనబోయిన ప్రవీణ్, వార్డ్ సభ్యులు కల్లెపు భాను చందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యడి స్వామిచరణ్, నాయకులు పంది నర్సింలు, జంగపల్లి ఆంజనేయులు, ప్రశాంత్, రాజు, మురళి, నాగ, రామ్ చరణ్, స్వామి, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబైన రాజరాజేశ్వర గుడి

- చోళుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి సర్వ శక్తులు
- పూర్వ కాలంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయం
- కొన్ని సవంత్సరాలుగా నిరాధారణకు ఆలయం
- నిరాధారణకు గురైన ఆలయానికి పూర్వ వైభవం తెచ్చిన రాజన్న భక్తుడు కరిపే మహేష్





దుబ్బాక ప్రతినిధి, జనవరి 18 (ప్రజా జ్యోతి) మాఘ అమావాస్యను పురస్కరించుకుని దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయం సర్వ హంగులతో సర్వం సిద్ధమైంది. చోళుల కాలంలో నిర్మించిన ఈ ఆలయానికి సర్వ శక్తులున్నాయని, కోరిన కోరికలు తీరుతాయని మండల పరిధిలోని కమ్మర్ పల్లి, అచ్చుమాయపల్లి, ఆరేపల్లి, పర్సరామ్ నగర్, పోతారం, గంభీర్ పూర్, శిలాజీ నగర్, రామక్కపేట, రగోత్తమ్ పల్లి, గోసాన్ పల్లి గ్రామాల భక్తుల ప్రగాఢ నమ్మకం. ఉదయం నుంచే స్థానిక పెద్ద చెరువులో పుణ్య స్నానాలు ఆచరించి ఆలయంలోని దేవదేవుడైన రాజన్నను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పూర్వ కాలంలోనే ఎంతో ప్రాచుర్యం పొందిన ఈ ఆలయం గత కొన్ని సవంత్సరాలుగా నిరాధారణకు గురైంది. నిరాధారణకు గురైన ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలనే ప్రధాన ఉద్దేశంతో రాజన్న భక్తుడైన కమ్మర్ పల్లి గ్రామానికి చెందిన కరిపే మహేశ్ ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నాడు. మహేశ్ స్వంత ఖర్చులతో ఆలయం చుట్టూ ఉన్న చెట్లు చేమలను తొలగించి శుభ్రం చేయించాడు. ఆలయానికి రంగులు వేయించాడు. ఆలయంలో ఎలక్ట్రిషన్ సరి చేయించాడు. ఆలయం, ఆలయ ఆవరణలో విద్యుత్ దీపాలను అలంకరించి ఆలయ పరిసరాలను జిగేల్ అనిపించాడు. వేద పండితులతో నిత్య పూజలు అందుంటున్న స్వామి వారికి మైక్ సెట్ ఇప్పించాడు. ధూపదీప నైవేద్యాలైన భక్తులకు సరిపోను పూజా సామాగ్రి, పులిహోర సామాన్లు ఇప్పించి తన రాజన్న భక్తిని చాటుకున్నాడు. సకల సౌకర్యాలు కల్పించిన భక్తుడు మహేశ్ కుటుంబాన్ని ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకుందాం. ఆలయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసిన భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొమురవెల్లిలో మల్లన్న నామస్మరణతో హోరెత్తిన పట్నం వరం

– శివసత్తుల చిందులు ఒగ్గు జానపదాలు మొక్కులు తీర్చుకున్న లక్షలాది భక్తులు







కొమురవెల్లి, జనవరి 18 (ప్రజాజ్యోతి):- ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలి ఆదివారం పట్నం వరంగా పిలువబడే జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మల్లన్న దర్శనార్థం శనివారం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం ఉదయం స్నానాలు ఆచరించి క్యూ లైన్లలో నిలబడి మల్లన్న స్వామి మామ్మెలు స్వామి. అంటూ నామస్మరణ చేస్తూ ఆలయ పరిసరాలను మారుమోగించారు. శివసత్తుల చిందులు, డోలు వాయిద్యాలు, ఒగ్గు కళాకారుల జానపద గానాలతో కొమురవెల్లి క్షేత్రం భక్తి పరవశంలో మునిగిపోయింది. భక్తులు మల్లన్న స్వామికి పసుపు--బండారు సమర్పించి, స్వామివారి ముఖమండపంలో గంగరేణి చెట్టు కింద పట్నాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు భక్తులు చేలక పట్నాలు, కేశఖండన మొక్కుబడులు నిర్వహించగా, కోడెల స్తంభానికి కోడెలను కట్టి తమ కోరికలు నెరవేర్చుకున్నారు. మల్లన్న అక్కగా భావించే శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి భక్తులు మట్టి పాత్రల్లో నైవేద్యం వండి బోనం అలంకరించి, శివసత్తుల చిందులతో నెత్తిన బోనం ఎత్తుకొని అమ్మవారి చేంతకు చేరుకున్నారు. సురాపనకం, కాల్లు, శాఖలు పోసి బోనాల నైవేద్యం సమర్పించి తమ పిల్లాపాపలు, కుటుంబ సభ్యులు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో తొలి ఆదివారం పట్నం వరంగా పిలువబడే జాతరకు ముఖ్యంగా హైదరాబాద్‌కు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సోమవారం ఉదయం నిర్వహించే హైదరాబాద్ యాదవ భక్తుల చిన్న పట్నం కార్యక్రమం సందర్భంగా పంచరంగుల ముగ్గులతో వేసిన చిన్న పట్నాన్ని తిలకించేందుకు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.





## మహిళా ఉపాధ్యాయురాలు అదృశ్యం

- ఆందోళనలో కుటుంబ సభ్యులు బంధువులు



తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి : వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన అరుణ అనే మహిళా ఉపాధ్యాయురాలు హైదరాబాద్‌లోని బడంగ్ పేట్‌లో (బయో. సైన్స్) ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. శనివారం రోజు 17 జనవరి 2026న తాండూరు నుండి బయలుదేరి ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో బస్సు దిగి మరో బస్సు ఎక్కే క్రమంలో ఈ బస్సు ఎక్కిందో ఎక్కడికి వెళ్లిందో తెలియదని ఆమె భర్త ఎ దేవేందర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆ మహిళా ఉపాధ్యాయురాలికి కొద్దిగా మానసికంగా మతిస్థిమితం సరిగా లేదని చెప్పారు. ఎక్కడైనా కనిపిస్తే ఈ క్రింది మొబైల్ నెంబరుకు కాల్ చేయగలరని మనవి చేశారు. మరిన్ని వివరాల కోసం దేవేందర్ రెడ్డి విశ్రాంత ఉపాధ్యాయుడు వినాయక మందిరం ప్రక్కన ఆదర్శ తులసీనగర్ తాండూర్ సెల్ నంబర్ 9490269308 కు తగిన సమాచారం ఇవ్వాలని కోరారు.

## కట్ట మైసమ్మ ఆలయం వద్ద అన్నదానం

- ప్రతి అమావాస్యకు దాతలు ముందుకు రావాలి
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వద్యా విఠల్ నాయక్





తాండూరు జనవరి 18 (ప్రజా జ్యోతి) : తాండూరు పట్టణం ఆదర్శనగర్ లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమాన్ని తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వద్యా విఠల్ నాయక్,లారీ ఓనర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, అయ్యప్ప సిమెంట్ ట్రేడర్స్ వ్యాపారి శివకుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు అందరి పైన మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రకాష్ అమ్మ వారి సేవలో ఉంటూ ప్రతి అమావాస్యకు అన్నదానం చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నరని అభినందించారు. ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి తాండూరు పట్టణానికి చెందిన లారీ ఓనర్ అసోసియేషన్ నాయకుడు శివకుమార్ ముందుకు వచ్చి అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఇక ముందు కూడా మరింత మంది ఈ ముందుకు వచ్చి అన్నదానం చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ విశ్రాంత ఉద్యోగి గంజిపల్లి నారాయణ, స్టాంప్ వెండర్ ప్రముఖ వ్యాపారి మల్లేశం, పలువురు ఉద్యోగులు మాజీ కౌన్సిలర్ శోభారాణి దంపతులు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బంటు వేణు గోపాల్, యువకులు అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## కార్మికులకు ఇబ్బంది కలిగించే లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేయాలి

సిఐటియు ప్రజా సంఘాల డిమాండ్



తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇబ్బంది కలిగించేలా తీసుకువచ్చిన లేబర్ కోడ్ చట్టాన్ని రద్దు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిఐటియు నాయకుడు కే శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గానికి నష్టం కలిగించేలా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికుల హక్కుల్ని కాలరాస్తూ,ఉపాధి హామీని నిర్వీర్యం చేయడంతో పాటు విద్యుత్ సవరణ చట్టం పేరుతో రైతులను, పేద ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై సమరశీల ఐక్య ఉద్యమాలకు కార్మిక వర్గం, రైతాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి విబిజి రామ్ జీగా చట్టం చేసి పేదల పొట్ట కొట్టడానికి కేంద్ర సర్కార్ సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గౌతాపూర్ గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ రాధ, కో కన్వీనర్ బాలయ్య గౌడ్,ఐనెల్లి గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ బిచ్చప్ప, కో కన్వీనర్ నరేంద్రమ్మ, కోటబాస్పల్లి గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ రవి, కో కన్వీనర్ జగన్, అంగన్వాడీ టీచర్స్ కృష్ణవేణి, ఉమా దేవి, విజయలక్ష్మి, అన్నపూర్ణ, శాంతమ్మ, పద్మమ్మ, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య సందర్భంగా దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమం

చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో అన్నదానం ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్







బోయిన్ పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి) : మౌని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీనగర్‌లోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం, జయనగర్ చౌరస్తాలోని నల్లపోచమ్మ ఆలయం, చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయాల వద్ద ఆయా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జంపన ప్రతాప్ మాట్లాడుతూ, పేదలకు ఒక పూట భోజనం అందించేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ బాంటియా, వివిధ ఆలయాల కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామరావు, అశోక్, కృష్ణ, అరుణ్ యాదవ్, క్రాంతి, ముప్పిడి మధుకర్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అసైన్డ్ భూములను గుంజుకుంటే సహించేది లేదు

- మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి



షాబాద్ జనవరి 18(ప్రజాజ్యోతి) : షాబాద్ మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములనే నమ్ముకుని ఆ భూములనే సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న పేద ప్రజల పొట్ట కొట్టడం సరికాదని షాబాద్ మాజీ జెడ్పిటిసి బారాస పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం రోజు మండల కేంద్రంలో ఆయన రేగడి దోస్వాడ తాళ్లపల్లి, మక్తగూడ, తిమ్మారెడ్డి గూడ గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నాలుగు గ్రామాలలో 400ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని రైతుల నుండి తీసుకొని ఓ సంస్థకు అప్పజెప్తున్నట్లు తెలుస్తున్నది అలా చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. వందల కుటుంబాలు ఆ భూములను నమ్ముకొని ఉన్నాయని వారందరూ రోడ్డున పడతారని తెలిపారు. ప్రభుత్వ భూములను లాక్కోవడమే పనిగా పెట్టుకోవడం సరికాదని అన్నారు. ఈ నెల 22వ తేదీన ఈ రెండు మూడు గ్రామాల భూబాధితులకు మద్దతుగా ఒక కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీనియర్ నాయకులు కార్తీక్ రెడ్డి తదితరులు వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కంటోన్మెంట్ 4వ వార్డ్‌లో కాలనీ సర్వసభ్య సమావేశం - సంక్రాంతి వేడుకలు





బోయిన్ పల్లి, జనవరి 18.(ప్రజా జ్యోతి) : కంటోన్మెంట్ బోర్డ్ పరిధిలోని 4వ వార్డ్ కృష్ణాపురి కాలనీలో కాలనీ సర్వసభ్య సమావేశం సంక్రాంతి పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ, రూ. 17 లక్షల వ్యయంతో తమ కాలనీలో ఎన్నాళ్ళుగా ఉన్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన బానుక నర్మదకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్మదను ఘనంగా సన్మానించారు. తన ప్రసంగంలో బానుక నర్మద మాట్లాడుతూ, గడిచిన 10 నెలల కాలంలో కంటోన్మెంట్ వ్యాప్తంగా సుమారు రూ. 15 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్‌లోని 8 వార్డుల్లో ప్రణాళికాబద్ధంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వార్డ్ అధ్యక్షుడు సచిన్, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రెసిడెంట్ సతీష్, భూషణ్, రాజేందర్, చంద్రశేఖర్, రేఖ భూషణ్‌తో పాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## హెూలీ ఫ్యామిలీ చర్చ్ ఫీస్ట్ వేడుకలలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




బోయిన్ పల్లి, జనవరి 18. (ప్రజా జ్యోతి) : తిరుమలగిరిలోని హెూలీ ఫ్యామిలీ చర్చ్‌లో క్రిస్మస్, న్యూ ఇయర్, ఫీస్ట్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అందరికీ క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపి, ఏసు క్రీస్తు బోధనలైన ప్రేమ, సేవ, త్యాగం, క్షమ గుణాలతో అందరూ సుఖసంతోషాలతో అనందమయ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అలాగే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలనే డిమాండ్ తో తాను ఎల్లుండి నుంచి చేపట్టిట్టిన రిలే నిరాహారదీక్షకు అందరి మద్దతు అవసరమని, మీ అందరి సహకారం ఉంటుందని ఆశిస్తున్నానని చెప్పారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంథోనీ, రేమండ్ హార్ ఉడ్, శాంసన్ సూర్యకాంత్, నవీన్, జాన్ బాస్కో, చర్చ్ ఫాదర్లు రెవరెండ్ మర్రెడ్డి, రెవరెండ్ ఛార్ల్స్ తదితరులు పాల్గొన్నారు.

## టిబికే ప్లానర్స్ కన్స్ట్రక్షన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

- యువత స్వయం ఉపాధితో ఎదగాలి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



యాచారం, జనవరి 18 (ప్రజాజ్యోతి) : యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని తన నివాసంలో మొండి గౌరెల్లి గ్రామానికి చెందిన ఇంజనీరు భరత్.. టీబీకే ప్లానర్స్ కన్స్ట్రక్షన్ 2026 కొత్త ఏడాది క్యాలెండర్ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. భరత్ కుమార్ ఇంజనీయార్ చదివి ఇంటి నిర్మాణ ప్లానర్గా ఎదిగడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆయన ఆదర్శంగా తీసుకొని మరింత మంది ఉన్నత చదువులు చదివి స్వయం ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందేలా రాణించాలని చెప్పారు. కార్యక్రమంలో ఇంజనీర్ తేరటి భరత్ కుమార్, నాయకులు యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్కు నరసింహ, సీనియర్ నాయకులు ఏట్టి లక్ష్మయ్య, సంగం రవి, కాల్వ. కుమార్, సందీప్, మహేశ్, నవీన్ తదితరులు పాల్గొనారు.

## 13వ వార్డు నుంచి బరిలో ఉంటా

- డాక్టర్ కెఎన్‌పవన్ పవార్



తాండూరు జనవరి 18 ప్రజాజ్యోతి : తాండూరు పురపాలక సంఘం నకు జరుగనున్న ఎన్నికలలో 13 వ వార్డు నుంచి బరిలో ఉండటం ఖాయమని డాక్టర్ కె ఎన్ పవన్ పవార్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగనున్న పురపాలక సంఘం కౌన్సిలర్ ఎన్నికలలో 13వ వార్డు కౌన్సిలర్ స్థానానికి ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉంటానని ధీమా వ్యక్తం చేశారు . గిరిజన సామాజిక వర్గానికి ఈ స్థానం నుంచి పోటీ చేసే అవకాశం రావడంతో ఈ ఎన్నికల బరిలో ఉంటున్నానని చెప్పారు. వార్డు ప్రజల సంపూర్ణ మద్దత్తుతోనే తాను పోటీలో ఉంటున్నానని చెప్పారు. తనకు కాంగ్రెస్ పార్టీ టికెట్టు రావడం కోసం మా గిరిజన సామాజిక వర్గం, స్థానిక ప్రజలు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ని కలుస్తామని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేస్తా

- కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు బి లక్ష్మి రాములు



తాండూరు జనవరి 18(ప్రజాజ్యోతి) : ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా వార్డు ప్రజలకు సేవలందిస్తున్నామని 20వ వార్డు కు చెందిన బి లక్ష్మి, రాములు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మిన కార్యకర్తగా గత ఎన్నో రోజులుగా పార్టీ జెండా కింద పని చేశామని చెప్పారు. ప్రస్తుతం జరుగనున్న మున్సిపల్ ఎన్నికలలో 20వ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నానని చెప్పారు. పట్టణంలోని గాంధీ నగర్ ప్రాంతం పరిధిలోకి వచ్చే 20 వ వార్డు ప్రజల మద్దతు తనకు ఉందని చెప్పారు. పార్టీ తనకు అవకాశం ఇస్తుందనే నమ్మకం మాలో ఉందని దీమా వ్యక్తం చేశారు.

## 31వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటా

- అంజాద్ అలీ పాషా



తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి : రానున్న పురపాలక సంఘం కౌన్సిలర్ ఎన్నికలలో 31 వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలో ఉంటానని స్థానిక నాయకుడు అంజాద్ అలీ పాషా అనే వ్యక్తి మీడియాతో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 31వ వార్డుకు ప్రాతినిధ్యం వహించిన ఎంతో మంది నాయకులు వార్డులో ఎలాంటి అభివృద్ధి చేయలేరని గుర్తు చేశారు. తాండూరు పురపాలక సంఘం కౌన్సిలర్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానని చెప్పారు. వార్డు ప్రజల మద్దతు తనకే ఉందనే నమ్మకంతో నే ఎన్నికలలో పోటీకి సిద్ధమవుతున్నట్లు చెప్పారు. తనకు అవకాశం ఇస్తే ప్రజల కోసం దేనికైనా సిద్దంగా ఉంటానని గుర్తు చేశారు. ప్రస్తుతం రానున్న ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా మాత్రమె ముందుకు వెళ్తానన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన కూడ పోటీ చేసేందుకు వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని చెప్పారు.

## సీనియర్ అకౌంటెంట్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 18 : చౌడాపూర్ మండల పరిధిలోని భజ్యా నాయక్ తాండకి చెందిన శ్రీనివాస్ గ్రూప్ – 3 పరీక్షల్లో సీనియర్ అకౌంటెంట్‌గా సత్తా చాటి తాండూర్ లో విధులు నిర్వహించడానికి శుక్రవారం రోజు నగరంలోని శిల్పకళ వేదికలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సీనియర్ అకౌంటెంట్ గా నియామక పత్రం అందుకున్నా సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గిరిజన విద్యార్థి శ్రీనివాస్ కు చౌడాపూర్ మండల ఎస్టీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ నాయకులు రామచందర్ నాయక్, శివరాం నాయక్, శ్రీనివాస్ నాయక్, తుకారాం నాయక్, రవి నాయక్, భాస్కర్ నాయక్ పాల్గొన్నారు.

## తాండూరు పట్టణంలో దారుణ హత్య

- ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య



తాండూరు జనవరి 18 ప్రజా జ్యోతి : హస్తి తగాదాల కారణంగా సొంత తమ్ముడిని హత్య చేసిన ఘటన తాండూరు పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం హత్యకు గల కారణాలపై స్థానికులు, కుటుంభసభ్యుల ద్వారా ఆరా తీశారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ తాండూర్ పట్టణం మాణిక్ నగర్ ప్రాంతంలో నివాసం ఉండే మోసిన్, రెహమాన్ ఇద్దరు అన్నదమ్ముల మధ్య ఉన్న హస్తి ఇంటి స్థలం విషయంపై తరచుగా గొడవలు జరుగుతుండేవని చెప్పారు. ఇదే విషయమై ఆదివారం కూడ ఇంటి స్థలం కోసం గొడవ పడిన మోసిన్ అనే వ్యక్తి తన సొంత తమ్ముడు రెహమాన్ హస్తి కోసం అడ్డొస్తున్నాడని కత్తితో విచక్షణ రహితంగా దాడి చేసిన హత్య చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## సుదర్శన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి





బాలాపూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) : ఇటీవల అనారోగ్యానికి గురైన మామిడి సుదర్శన్ రెడ్డి ని మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి జిల్లాలగూడలోనీ ఆయన నివాసంలో ఆదివారం పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కోలుకుంటున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి మనోధారిని కల్పించి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటదని మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నాయకులు భూపేష్ గౌడ్, సునీత బాలరాజ్, నరసింహారెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సోషల్ మీడియా సభ్యులు వీరు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి తిరుమలాపూర్ ఉపసర్పంచ్..



షాబాద్ జనవరి 18 (ప్రజాజ్యోతి) : షాబాద్ మండల కేంద్రంలోని తిరుమలాపూర్ గ్రామపంచాయతీ ఎన్నికలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ మహేందర్ ఆదివారం రోజు బారాసల్లో కలిశారు. మాజీ జెడ్పిటిసి అవినాష్ రెడ్డి అతనికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అతని అనుచరులకు కూడా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీలకు ఏమి చేయడం లేదని అభివృద్ధిలో ఎలాంటి ముందడుగు లేదని విమర్శిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ చాలామంది బారాసలోకి వస్తున్నారని తెలిపారు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు నిరసనగా తమ పార్టీ తీర్థం పుట్టుకుంటున్నట్లు తెలిపారు కొందరు తెలియక ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన వాళ్ళందరూ వారం రోజుల్లో తిరిగి బీఆర్ ఎస్ లోకి వస్తున్నట్లు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తిరుమలాపూర్ యువకులు బారాస సీనియర్ నాయకులు నారం రెడ్డి నర్సింగరావు శ్రీనివాస్ గౌడ్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్యపల్లిలో వైభవంగా మాఘ అమావాస్య జాతర

## స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి.
మాఘఅమావాస్యపురస్కరించుకుని వేములవాడ రూరల్మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆది



శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకుఅర్చకులు, గ్రామస్తులుఘనస్వాగతంపలికారు.అనంతరం ఆయన స్వామి వారికి మొక్కులు చెల్లించుకుని, నియోజకవర్గ ప్రజలు అందరు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు..ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ ప్రముఖులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జాతర నేపథ్యంలో ఆలయ పరిసరాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు. కాంగ్రెస్, మండలశాఖ,అధ్యక్షుడు,వకులభరణం.శ్రీనివాస్ .గ్రామ,సర్పంచ్.మల్లేశం.ఇండి న్యూస్,ఛానల్,బండి .రజనీకాంత్,అచ్చ. వినోద్, పూజారి. మాసం.మల్లేశం, మారం. రాజేశం. గ్రామస్తులు ప్రజా ప్రతిని ధులు సర్పంచులు తదితరులు ఉన్నారు..

# ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైన అమ్మాయికి ఆర్థిక సహాయం

చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అమ్మాయి ప్రతిభను గుర్తించి చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షుడు చిల్లా శ్రవణ్ కుమార్ అమ్మాయికి సన్మానం చేసి ఆర్థిక సహాయం అందించారు.3 వ వార్డ్ కు చెందిన గుజ్జేటి మల్లేశం కూతురు గుజ్జేటి అశ్విత జాతీయ స్థాయి ఫుట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 21 తేదీన మణిపూర్ లోని ఇంపల్ లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంది. కాని ప్రయాణ ఖర్చులు భారంగా



ఉండడం తో వారి ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో బిజెపి నేత చిల్ల శ్రవణ్ ను సంప్రదించారు.దీంతో అమ్మాయి ప్రతిభ గుర్తించి శాలువతో సత్కరించి రు .10000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో 3 వ వార్డు వాస్తవ్యులు గొరవేణి ఐలయ్య, గొరవేని నరసయ్య, కొమ్మనవేని విఠల్,చిల్ల శ్రీను,చిల్ల మహేష్,గొరవేణి మధు,పొన్నాలరాజేష్,రాహుల్,అభి,మని సాయి,సాయి తేజ ,మనోజ్,అజయ్,త్రినేష్,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో జరిగే సమ్మక్క –సారలమ్మ జాతర కు రమ్మని చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ను నిర్వాహకులు ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండ వస్తానని ,అమ్మ వార్లను దర్శించుకుంటానని అన్నారు. జాతర పోస్టర్ ను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డీ, సర్పంచ్ లింగాల ఆనంద్, సమ్మక్క –సారలమ్మ కమిటీ చైర్మన్ సంధవేణి రాజు,మార్కెట్



వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జనరల్ సెక్రటరీ కోలపురి శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మండల లస్మయ్య, ఉపసర్పంచ్ ఇనుకొండ రమణ రెడ్డీ,కమిటీ సభ్యులు బుర్ర తిరుపతి, కోలపురి నాంపల్లి, కర్రే కాంతం, ఉప్పు కర్ణాకర్, సామానపల్లి శ్రీనివాస్, బత్తుల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గాలం గుట్టలో మాఘ అమావాస్య వేడుకలు

ఎల్లారెడ్డిపేట జనవరి 18( ప్రజాజ్యోతి ):
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల రాచర్ల గొల్లపల్లి" గాలం గుట్ట" ఆంజనేయస్వామి దేవాలయంలో మాఘ అమావాస్య వేడుకలను నిర్వహించారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య సందర్శించారు. గ్రామంలోని అధిక సంఖ్యలోభక్తులు హాజరయ్యారు. వేద పండితులు రఘురాంశర్మ గీతా మందిరం వారి చేత ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించి, అన్నదానాన్ని నిర్వహించారు. పాలకవర్గం ఆలయ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఘనంగా ఏర్పాట్లు నిర్వహించారు.



# నేతకాని వర్గానికి ప్రాధాన్యత ఇచ్చిన పార్టీకే మద్దతు

## తెలంగాణ వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో సముచిత అవకాశం కల్పించాలి దుర్గం నగేష్ డిమాండ్

ఎన్టీపీసీ,(ప్రజాజ్యోతి) జనవరి 18:
మున్సిపల్ ఎన్నికల్లో నేతకాని వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించే పార్టీకే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని నేతకాని జేఏసీ నాయకుడు దుర్గం నగేష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో నేతకాని సామాజిక వర్గానికి జనాభా, ఓటు బలం మేరకు కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటివరకు రాజకీయ పార్టీలు నేతకాని వర్గాన్ని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ, ఎన్నికల్లో ప్రతినిధిత్వం ఇవ్వడంలో తీవ్ర వివక్ష చూపుతున్నాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా, కార్పొరేషన్, మున్సిపాలిటీలో నేతకాని వర్గానికి గణనీయమైన ఓటర్లు ఉన్నప్పటికీ గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. జెండాలు మోసే కార్యకర్త



లుగా మాత్రమే వాడుకొని, ఎన్నికల అనంతరం పక్కన పెట్టే ధోరణిని ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు. రాబోయే కార్పొరేషన్/ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీఎస్పీ బిజెపి సహా అన్ని రాజకీయ పార్టీలు నేతకాని వర్గానికి సముచిత సంఖ్యలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీ అయితే నేతకాని వర్గానికి న్యాయం చేస్తూ టికెట్లు కేటాయిస్తుందో, ఆ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం నేతకాని సంఘాలన్నీ ఏకతాటిపై నిలబడి సంపూర్ణంగా మద్దతు ఇస్తాయని తెలిపారు. గతంలో నేతకాని వర్గాల ఐక్యతతో ఎంపీని, ఎమ్మెల్యేతోపాటు అనేక స్థానాల్లో సర్పంచులను, ఎంపీటీసీలను జడ్పీటిసిలను, గెలిపించిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. తమ డిమాండ్లను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో నేతకాని వర్గాల రాజకీయ శక్తి ఏమిటో చూపించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

# వెంకటేశ్వర కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యవర్గం ఏర్పాటు

చొప్పదండి, జనవరి 18 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లో శ్రీ వెంకటేశ్వర కార్మిక సంఘంఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు



చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ముద్దంకుమార్, చిర్ర తిరుపతి, అధ్యక్షులు గా కోలపురి సాగర్, ఉపాధ్యక్షులుగా బత్తుల నర్సింగం, క్యాషియర్ గా కొలపురి కార్తిక్ ప్రధాన కార్యదర్శి గా గజ్జల లక్ష్మణ్, ప్రచార కార్యదర్శి గా గజ్జల రాములు, చిట్టి ఏజెంట్లు గా బత్తుల హరీష్, కోలపురి హరీష్ బాబు, గౌరవసలహాదారులు గా వెల్మ రఘుపతి రెడ్డి, రామడుగు రాజయ్య,కార్యవర్గ సభ్యులు గా గడుగు కొమురయ్య, చిర్ర మల్లేష్ ఉయ్యాల మల్లయ్య, రామడుగు కనకయ్య తదితరులను ఎన్నుకున్నారు.

# జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ బ్యూరో, జనవరి 18( ప్రజాజ్యోతి):
ఇటీవల క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పి. శ్రీ రిత్విక్, జి. అభిలాష్ లు అత్యంత ప్రతిభ



కనబరిచి ఈ నెల 19 నుండి 22 వ తేదీ వరకు క్రికెట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో మహారాష్ట్ర లోని నాగపూర్ లో జరగనున్న 36 వ జాతీయ స్థాయి సీనియర్స్ మెన్ క్రికెట్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా|| ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు, కె.హన్మంతరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు జి.మహేష్, యస్. రాజు .సి హెచ్.సాజన్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి):
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టిడిపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు



వంచ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.మొదట కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మానేరు బ్రిడ్జి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమంలో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని, పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ మారినట్టు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి కృష్ణ గౌడ్

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి)
రేకుర్తి డివిజన్కు చెందిన మాజీ కార్పొరేటర సుధగోని మాధవి కృష్ణ గౌడ్ తాము పార్టీ మారినట్టు వచ్చిన వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.<ఇటీవల డివిజన్ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన



వెలిచాల రాజేందర్ రావు తమ ఇంటికి వచ్చారని, అతిథిగా వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించామని తెలిపారు. అయితే ఆ సమయంలో తమకు తెలియకుండా కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పారని, వెంటనే వాటిని తొలగించామని పేర్కొన్నారు. ఆ సందర్భాన్ని కొందరు దురుద్దేశంతో ఫోటోలు తీసి మీడియాకు అందించారని, దీనివల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యామని తెలిపారు.గతంలో ఇండిపెండెంట్గా గెలిచి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో టీఆర్ఎస్లో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన నాయకత్వంలో డివిజన్ను అభివృద్ధి చేశామని, అలాంటి పరిస్థితుల్లో పార్టీ వీడే ప్రసక్తే లేదన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 19వ డివిజన్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వెంటే ఉంటామని, బీఆర్ఎస్ను వీడే ఆలోచన లేదని స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ మొండిచెయ్యి

## గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్ టౌన్, జనవరి 18( ప్రజాజ్యోతి)
మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచెయ్యి చూపిందని తెలంగాణ జాగృతి



కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు బీసీ రిజర్వేషన్లను క్రమంగా తగ్గిస్తోందన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను భారీగా కోతపెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే విధానాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉండగా, ప్రస్తుతం బీసీలు రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్నప్పటికీ కేవలం 31 శాతం రిజర్వేషన్ మాత్రమే కల్పించారని తెలిపారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేస్తోందని, తెలంగాణలోనూ బీసీలను రాజకీయంగా అణచివేస్తోందని హరిప్రసాద్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ అంశంపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకుడు బోనాల శివ


వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి:
వేములవాడ పట్టణంకు చెందిన,బోనాల.,శివ,యువజన,నాయకుడు,ఆదివారంరోజున,తన150మందిఅనుచరులుతో,కాంగ్రెస్,ర్టీలో చేరారు... కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. వేములవాడ పట్టణ బీజేపీ



పార్టీకి మున్సిపల్ ఎన్నికల ముందుభారీ షాక్ తగిలింది.. బీజేపీ వేములవాడ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజన్న యూత్ అధ్యక్షుడు బోనాల శివ బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి సుమారు 150 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రభుత్వ విప్ఆది శ్రీనివాస్, నాయకత్వంలో, వేములవాడపట్టణంఅన్నిరంగాల్లోఅభివృద్ధిచెందిందనితెలిపారు.

# కరంట్ షాక్ తో ఎద్దు మృతి

వేములవాడ, జనవరి, 18: ప్రజాజ్యోతి.
వేములవాడ రూరల్ మండలం, లింగంపల్లి గ్రామంలో, విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. రైతు దుమల. దేవయ్య పొలం లో



పనులు ముగించుకొని పశువులపాకకు వస్తుండగా, రోడ్ ప్రక్కన వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాద వశాత్తు ఎద్దుకు తగిలాయి. దీనితో ఎద్దు అక్కడిక్కడే ప్రాణాలు విడిచింది. 80వేల విలువ కలిగిన ఎద్దు మరణించడంతో రైతు దేవయ్య, కన్నీరు మున్నీర్ గావిలపించాడు. సంబందింత అధికారులు తక్షణమే స్పందించి ఆదుకోవాలి అని కోరాడు.

# ఆర్నకొండలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి, జనవరి 18 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మండలం ఆర్నకొండలో గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యులు కాయిత సాయి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్కే హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ శిభిరం లో




ఉచితంగా బీపీ,షుగర్ పరీక్షలతో పాటు పలువురికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించి కావలసిన మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు బండారి రాజుకుమార్, సాయికృష్ణ, ప్రియ, భాజపా మండల అధ్యక్షులు మొగిలి మహేష్, సర్పంచ్ వడ్లూరి లక్ష్మి – భూమయ్య, ఉప సర్పంచ్ అనీల్ , దుశాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి , వెంకటరమణ , గుంట ఐలయ్య, రాపెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్కే మద్దతు ఇవ్వాలి

## వెలిచాల రాజేందర్ రావు

కరీంనగర్ టౌన్, జనవరి 18 (ప్రజాజ్యోతి)
కరీంనగర్ నగరాన్ని, 48వ డివిజన్ను అభివృద్ధిలో అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పిలుపునిచ్చారు. ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, తన తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు బాటలో నడుస్తూ నిస్వార్థంగా సేవ చేస్తానని, నయా పైసా ఆశించనని స్పష్టం చేశారు.ఆదివారం 48వ డివిజన్లో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని



రాజేందర్ రావు ప్రారంభించారు. అనంతరం డివిజన్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బస్తీబాట నిర్వహించి ఇంటింటా ప్రచారం చేపట్టారు. మహిళలు మంగళహారతులు, ఒగ్గుడోలు కళాకారుల డప్పు చప్పుళ్ల మధ్య అడుగడుగునా ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కరీంనగర్ పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగాయని, అప్పట్లో కరీంనగర్లో అప్పటి సీపీ అభిషేక్ మహంతి 20 మంది బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం సంచలనంగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు వేయడం వృథా అని, కాంగ్రెస్తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మీసా రమాదేవి, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం గ్రామ ప్రజలకు తాగునీటిని అందించిన మధుబాబు

– గ్రామ ప్రజల శ్రేయస్సే నా ధ్యేయం మధుబాబు



**సత్తుపల్లి జనవరి18(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామ పంచాయతీలో గల ప్రకాష్ నగర్ కాలనీ,జలగం నగర్,ముస్లిం బజార్ లో తాగునీరు బురదగా రావటంతోటి గమనించిన మధు బాబు యూత్ సభ్యులు వెంటనే దాసరి మధుమోహన్ రెడ్డికి తెలపటంతో పనులు ప్రారంభించి, మంచి నీటిని ప్రజలకు అందించాలని ఆదేశించటంతో, వెంటనే మధుబాబు యూత్ ఆయా ప్రదేశాల్లోకి వెళ్లి పరిశీలించగా,ఎప్పుడో పాత కాలంలో వేసిన పైపులు తుప్పు పట్టి బురద నీరు వస్తుండటం గమనించారు. ఆస్థానంలో కొత్త పైపులు వేసి, ఆయా ఏరియాలకు తాగేందుకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు నాకు ముఖ్యమని,గంగారం ప్రజలంతా క్షేమంగా ఉండాలని ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడటం నా బాధ్యతని అన్నారు. ఎటువంటి ఇబ్బంది ఉన్న ప్రజలకు లోటు లేకుండా చేస్తానని,ఇలాంటి పనులు చేయటంతో ఆ నగరవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# కారణజన్ముడు మన తారక రాముడు: ఎమ్మెల్యే రాగమయి

– ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**సత్తుపల్లి జనవరి18 (ప్రజా జ్యోతి)** తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన కారణజన్ముడు, మన తారక రాముడని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ నందమూరి తారక రామారావు 25వ వర్ధంతి సందర్భంగా మెయిన్ రోడ్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సినీ రంగంలో శిఖర స్థాయికి ఎదిగి, రాజకీయాల్లో ప్రజానాయకుడుగా విశిష్టత గుర్తింపు పొందారని,తన అపార ప్రతిభ,ఆత్మ నిబ్బరం, ప్రజాసేవే తప్పు ఆయన సాధించిన విజయాలు ఆయన మరణానంతరం కూడా ప్రజల హృదయాల్లో వెలుగుతూనే ఉన్నాయని అన్నారు. పేద ప్రజల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి, ఎన్నో సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. మండలాలు విభజన,కిలో బియ్యం రెండు రూపాయలు, స్త్రీలకు సమాన హక్కు, వ్యవసాయ భూమిపై ఆస్తిపన్ను రద్దు వంటి బృహత్తర సంక్షేమ పథకాలను తీసుకొచ్చి నిరుపేదలకు అందించారని, తెలుగు రాష్ట్రాల గుండెల్లో ఆయన చెరగని ముద్ర వేసి, నేటికీ ఆయనను తలుచుకుంటున్నాము అంటే ఆయన చేసిన కార్యాలు ఎప్పటికీ మర్చిపోమని నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చలసాని సాంబశివరావు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, కొత్తూరు సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, యనమాల అజయ్, ఆంగోతు రామారావు,షరీఫ్, వేంసూర్ సర్పంచ్ ఫక్రుద్దీన్, మానుకోట ప్రసాద్,కమల్ పాషా,చల్లగుళ్ల కృష్ణయ్య,గఫార్, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మండల నాయకులు



**నేలకొండపల్లి, జనవరి 18 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ముద్దులపల్లి మార్కెట్ వద్ద నేలకొండపల్లి మండల నాయకులు కలిశారు. హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కోడాలి గోవిందరావు, పాకనాటి కన్నారెడ్డి, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, పెద్దపాక సైదులు, కడియాల నరేష్, మరికంటి రమేష్, సర్పంచ్ లు బోయిన వేణు, కుక్కల నరేష్, కట్టెకోల నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు..

# పేదల అభివృద్ధి దాత ఎన్టీఆర్
# కారేపల్లిలో ఘనంగా 30వ వర్ధంతి వేడుకలు



**కారేపల్లి, జనవరి18, ప్రజా జ్యోతి:** తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ ఎప్పటికీ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారని ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి,సింగరేణి మండల టిడిపి అధ్యక్షులు మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సింగరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ వీర ప్రతాప్ (టోనీ) ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్య లక్ష్మీ వార్డు సభ్యుల ను, పాత్రికేయులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండెపూడి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ టోనీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండేపూడి మాట్లాడుతూ పంచాయితీ పాలకవర్గం పచ్చదనం పారిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తెలుగు జాతి ఆత్మగౌరవమే నినాదంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పార్టీని స్థాపించి పాలనాపరమైన నిర్ణయాలలో కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా ఎన్టీఆర్ రాజకీయాలలో తనదైన ముద్రవేశారన్నారు. నేటికీ ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే గ్రామస్థాయిలో అమలవుతున్నాయంటే వాటి ప్రభావం ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. రంగం ఏదైనా తన ప్రత్యేకతను చాటి చెబుతూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న రాజకీయ నాయకులలో ఎప్పటికీ మొదటి స్థానం ఎన్టీఆర్ దే అని అన్నారు. నేడు ఎన్టీఆర్ మరణించి 30సంవత్సరాలు పూర్తవుతున్నా నేటి వరకు వర్ధంతిని కొనసాగిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలుగుదేశానికి పూర్వ వైభవం వస్తుందని, ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదని ఆదిశగా కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. కాగా వర్ధంతి సంస్మరణ సభలో కాంగ్రెస్ నాయకులు తలారి చంద్ర ప్రకాష్, పగడాల మంజుల, సిపిఎం నాయకులు కొండెబోయిన నాగేశ్వరరావు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులర్పించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ తెలుగుదేశం పార్టీ శాఖ అధ్యక్షుడు దుద్ది నపూడి కొండలరావు, చిర్రా భద్రయ్య చిన్ని శ్రీనివాసరావు, జిల్లాయూత్ నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు మాజీ ఉపసర్పంచ్ ఎలగందుల మధు, వెంకటేశ్వర్లు, ఆళ్ల సత్యనారాయణ, పెద్దమ్మ సత్యం, ముఖర్జీ, కోయ శేషయ్య, నాగళ్ళ నాగేశ్వరరావు, ఎస్ కే బందెల్లి, కాసాని లక్ష్మీనారాయణ, కంచి సాయి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులు ఆత్మీయ ఆతిథ్యం సంప్రదాయ పరిమళం ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.సీఎం ఫిదా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. భోజనం అదిరింది.ఆతిథ్యం మెరిసింది అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసు నోరూరించే రొయ్యల ఇగురు,చేపల కూర అదిరిపోయే మటన్ ఫ్రై ప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు.దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.మాంసాహారం శాఖాహారం రెండూ విశేషమేమాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్ కొబ్బరి ఇగురు,పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.శాలువా సత్కారం హస్తకళా బహుమతి భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి,హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

# ఖమ్మం జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఖమ్మం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు, హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ వడ్డేం విజయ్, ల ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ఖమ్మం పార్లమెంటు పరిధిలో వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో పలుచోట్ల ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు,అలాగే సినీ నట సర్వభౌముడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన అపర భగీరథుడు 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని అప్పటినుండి మొదలు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సుపరిపాలన సాగించిన వారు ప్రపంచ దేశాలకు తెలుగు రాష్ట్రాలను తెలుగును పరిచయం చేసిన మహానుభావుడని రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నాయకులు ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్ లలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు వెళ్లి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వనమా వాసు, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, కూచిపూడి జై, కన్నెటి పృథ్వీ, గుండపిన్ని నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, నల్లమల శ్రీనివాస్, నున్నా నవీన్, చుండూరు రాజేశ్వరి, మందపల్లి రజిని, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జున శ్రీను, తాడిశెట్టి స్వాతి, మేకల సత్యవతి కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, సంపత్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దివంగత డాక్టర్
# టీవీ రామ్ స్థాపించిన నవత పబ్లిక్ స్కూల్

– 1998 / 99 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

– గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు





**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 18: ప్రజా జ్యోతి** పాల్వంచ పట్టణం లోని నవత పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆత్మీయ కలయిక వేదికగా ఏర్పాటు చేసుకొని వారి అనుభూతుని పంచుకుంటూ, ఎందరో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడుగా, పాల్వంచ సీనియర్ జర్నలిస్టుగా పనిచేస్తూ పలువురి మన్ననలు పొందుతున్న ఎండి జైనుల్లా బుద్దిన్ సేవలను పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు వారి జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఎంతో సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో గురువులు (టీచర్స్) జైనుల్లా, సైదులు, పూసపాటి సాయి కృష్ణ, రఘురాం, జీఎస్ కుమార్, స్వరూప రాణి, మనీ, రజిని, ఇంద్రజ, ఆదిలక్ష్మి, విద్యార్థులు శరత్, రవి, ప్రణీత్, గోపి, వంశీ, ప్రవీణ్, దీప్తి, శశికళ, తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల సభకు తరలివెళ్లిన శ్రేణులు



**నేలకొండపల్లి, జనవరి 18 ప్రజా జ్యోతి :** ఖమ్మం లో ఆదివారం జరిగిన సీపీఐ వందేళ్ల సభ కు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. కోలాటం, డప్పు వాయిదాలతో, నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. జాతీయ నాయకులు వేషదారణలో యువత అగ్రభాగం న నిలిచారు. బాణా సంచాలు కాల్చి....ఎర్ర జెండా చేత పట్టుకుని నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కాశబోయిన అయోధ్య. పోలంపల్లి నారాయణ, కృష్ణంరాజు, కుంచం బిక్షం, నళిని తదితరులు పాల్గొన్నారు.

# చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు

– 12 కేసులు నమోదు

– తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్







**పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 18: ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలంలోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాలపై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు, వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. అన్ని రకాల వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు.భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30 వ వర్ధంతి



**చర్ల,జనవరి 18:(ప్రజా జ్యోతి ):** చర్లలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి స్థానిక అంబేద్కర్ సెంటర్ లో టి డి పీ దిమ్మ వద్ద మాజీ రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి ఆంజనేయులు , టిడిపి కార్యకర్తలు అభిమానులు యెన్ టి ఆర్ కు ఘన నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా కొత్తపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ రాజకీయాల్లో విప్లవం అంటే యెన్ టి ఆర్ అని పేదల పాలనకు చిరునామా అని ప్రజానాయకుడుగా తాను ముఖ్యమంత్రిగా పేద ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు అని రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు అని తెలిపారు .ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రేగల్ల సుధాకర్, మండల నాయకులు నల్లూరి శ్రీను, గుర్రాల చిన్న ,బాసిబోయిన నాగేశ్వరరావు ,పూజారి కొండబాబు, సురేంద్ర, రంగు ముత్తయ్య ,బెత ప్రసాద్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరువగలమా.. నిన్ను మహానీయుడా..

– ఎన్టీఆర్ ది అసామాన్య చరిత్ర తెలుగు వారికి

కీర్తిప్రతిష్టలు తెచ్చిన ఘనత ఆయనది..

కట్రం స్వామిదొర.. తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్

**అశ్వారావుపేట, జనవరి18, ప్రజాజ్యోతి:** తెలుగువారి కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత నందమూరి తారక రామారావుదని అటువంటి మహనీయుని సృష్టి ఉన్నంతకాలం ప్రజలు మరువలేరని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కట్రం స్వామి దొర, మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని వివేకానంద కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన చరిత్ర ఎన్టీఆర్ దని అధికారం అంటే ఆస్వాదించడానికి కాదు ప్రజలకు సేవచేయడానికి అని చేసి చూపిన నిస్వార్థ నాయకుడు ఆయనేనన్నారు. సమాజంలోని కొన్ని వర్గాలకే పరిమితమైన అధికారాన్ని అట్టడుగు స్థాయిలో ఉన్న అణగారిన వర్గాలకు చేరువ చేసి వారిని రాజకీయంగా నిలబెట్టారన్నారు. సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు అందించి వారి గుండెల్లో చిరంజీవిగా నిలిచారని కొనియాడారు. టిడిపి మండల నాయకులు, అంకోలు వెంకటేశ్వరరావు, రోహిణి కుమార్, బ్రహ్మం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## మెట్రో రైళ్ల కొనుగోలుపై హెచ్ ఎంఆర్ఎల్ దృష్టి

**మొదటిపేజీ తరువాయి..**

తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే వాటి కొనుగోలుకు టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. రద్దీ సమయాల్లో ఆరు కోచ్‌ల కొత్త రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఇవి వస్తే రద్దీని తట్టుకునేందుకు సరిపోతుంది. మెట్రో స్వాధీనం వరకు వేచి చూడకుండా ప్రభుత్వం అనుమతి ఇస్తే ముందుగానే టెండర్లకు వెళ్లే ఆలోచనలో హెచ్ఎంఆర్ఎల్ ఉంది.మెట్రో యాజమాన్య బదిలీ ప్రక్రియపై ఐడీబీఐ క్యాపిటల్‌ను ఆర్థిక సలహాదారుగా నియమించారు. ఈ సంస్థ మదింపు ప్రక్రియ చేపట్టింది. మరో వారం రోజుల్లో వీరి నివేదికను సర్కారుకు అందజేసే అవకాశం ఉంది. సాంకేతిక అంశాల కోసం మరో కమిటీ నియమించే పనిలో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైలు లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఉంది.ఇటీవల హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై సీఎంకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి లేఖ రాశారు. మెట్రో రెండో దశపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో చర్చించినట్లు తెలిపారు. మెట్రో తొలిదశను ఎల్ అంట్ టీ నుంచి తెలంగాణ ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాల్సి ఉందని ఆయన చెప్పారని పేర్కొన్నారు. మెట్రో టేకోవర్ ఒప్పందాలు, దానికి సంబంధించిన లావాదేవీలు ఇంకా పూర్తి చేయలేదని ఆయన చెప్పారని తెలిపారు. ఈ లావాదేవీల ప్రక్రియ జరిగిన తరువాత హైదరాబాద్ మెట్రో రెండో దశపై కేంద్రం చర్యలు చేపడుతుందని తెలిపారని వెల్లడించారు.కేంద్రం ఇప్పటికే మెట్రో రెండో దశకు అంగీకరించినట్లు మనోహర్ లాల్ ఖట్టర్ చెప్పారని, రెండో దశపై కమిటీ ఏర్పాటుకు సైతం నిర్ణయం తీసుకున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ సంస్థ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్ రెడ్డితో కూడా చర్చించి నిర్ణయం తీసుకున్నామని ఖట్టర్ చెప్పారని కిషన్ రెడ్డి వెల్లడించారు.

## ముఖ్యమంత్రివా?

**మొదటిపేజీ తరువాయి..**

ధ్వంసం చేయాలని ఖమ్మం సభలో రేవంత్ రెడ్డి పిలుపునివ్వడాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగానే కాకుండా హోంమంత్రి బాధ్యతలు కూడా నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కనీస సోయి లేకుండా బీఆర్ఎస్ పార్టీ జెండా గద్దెలను ధ్వంసం చేయాలని పిలుపునివ్వడాన్ని కేటీఆర్ తప్పుబట్టారు. పదేళ్ల కాలంలో శాంతిభద్రతల నిర్వహణలో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణలో నేడు అరాచక పర్వానికి ద్వారాలు తెరిచే వారు అధికారంలో ఉండడం రాష్ట్రానికి పట్టిన దరిద్రమని కేటీఆర్ దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాపై ఉన్న చెక్కుచెదరని అభిమానాన్ని చూసి రేవంత్ రెడ్డికి మైండ్ బ్లాక్ అయ్యిందని మాజీ మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అందులో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. రెండేళ్ల కాలంలోనే అట్టర్ ఫ్లాప్ పాలనతో ప్రజల్లో వ్యతిరేకతను మూటగట్టుకున్న రేవంత్ రెడ్డికి పూర్తిగా మతిభ్రమించిందని ఇవాల్టి సభ సాక్షిగా తేలిపోయిందని ప్రకటించారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే చురుగ్గా స్పందించి అరెస్టులు చేసే పోలీసు శాఖ, డీజీపీ రేవంత్ రెడ్డి చేసిన ఈ తీవ్రమైన, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక ఉన్న అసలు కుట్ర ఇవాళ తెలంగాణ సమాజానికి అర్థమైందని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రెండేళ్లుగా తన పాత బాసు ఆదేశాల మేరకు తెలంగాణకు తీరని నష్టం చేసేలా జలహక్కులను రేవంత్ రెడ్డి కాలరాశారని గుర్తుచేశారు. నేడు ఆయన చేసిన ప్రకటనతో నిజస్వరూపం బట్టబయలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఒక మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే రేవంత్ రెడ్డి ఏ క్షణమైనా దాని నుంచి బయటకు దూకేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ.. మరోవైపు తెలంగాణ ప్రజలు తిరస్కరించిన టీడీపిని తిరిగి ఈ గడ్డపైకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి పన్నాగం పన్నుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ సంచలన ప్రకటన చేశారు. దీనిని 4 కోట్ల తెలంగాణ సమాజం తప్పకుండా తిప్పికొడుతుందని కేటీఆర్ తెలిపారు. నీళ్ల నుంచి మొదలుకొని నిధులు, నియామకాల వరకూ తెలంగాణ ప్రయోజనాలను పాతాళంలోకి నెట్టిన కోవర్టు రాజకీయాలకు, రాష్ట్రానికి చేసిన ద్రోహానికి రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డిది ద్రోహి చరిత్ర

**మొదటిపేజీ తరువాయి..**

పొడవడమే ఆయన నైజమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమైక్యవాదుల పక్షాన నిలబడి, తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర రేవంత్ రెడ్డిదని, ఆయన డీఎన్ఏలోనే ద్రోహ బుద్ధి ఉందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కోసం ఎమ్మెల్యేలను కొనేందుకు నోట్ల బ్యాగులతో దొరికిపోయిన 'ఓటుకు నోటు' దొంగ అని, అటువంటి వ్యక్తి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి రాజకీయ పయనం ఎప్పుడూ తన స్వప్రయోజనాల కోసమే సాగిందని హరీష్ రావు ఆరోపించారు. ఎన్టీఆర్ ద్వేషించిన కాంగ్రెస్ పార్టీలో చేరిన రేవంత్, ఇప్పుడు కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూనే బీజేపీ, టీడీపీలతో చీకటి స్నేహాలు చేస్తున్నారని మండిపడ్డారు. పగలు రాహుల్ గాంధీ జపం చేస్తూ, రాత్రి వేళల్లో బీజేపీ, టీడీపీ కూటమికి మేలు చేసేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. స్వరాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి కూడా పొరుగు రాష్ట్ర ప్రయోజనాల కోసం బనకచర్ల వంటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం

వాకాటి శ్రీహరి,నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను,మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు.అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని,ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం,ఒక కుటుంబం





జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని,కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు.విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు.గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.నర్సింగ్ కళాశాలలో జపనీస్,జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు.నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి,డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూలి మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి,మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావు,కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ విక్రమ్ సింగ్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు ఎన్టీఆర్ సరైన నిర్వచనం

**మొదటిపేజీ తరువాయి..**

నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు అన్నారు. అన్ని వర్గాలను రాజకీయాల్లోకి తీసుకురావాలని ఆలోచించిన ఏకైక నాయకుడు ఎన్టీఆరేనని సీఎం గుర్తు చేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అన్న సీఎం, రూ.2కే కిలో బియ్యం ప్రవేశపెట్టి ఆహారభద్రతకు ఎన్టీఆర్ నాంది పలికారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని సగర్వంగా నినదిద్దామని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్ వైఎస్సార్సీపీ క్రెడిట్ అని ఎద్దేవా చేశారు. సైబరాబాద్, అమరావతి, కియా, భోగాపురం వంటివి మన క్రెడిట్ అని చంద్రబాబు వెల్లడించారు. రెండింటి క్రెడిట్‌కూ పొంతనే లేనప్పుడు ఇక క్రెడిట్ చోరీకి అవకాశం ఎక్కడ ఉందని ప్రశ్నించారు.



రాజకీయ ముసుగులో గిల్లికజ్జాలకు పాల్పడుతూ తోక జాడిస్తే ఎక్కడున్నా పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం జాగ్రత్త అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలు ఘోరాలు చేస్తే ఉపేక్షించమని వైఎస్సార్సీపీని చంద్రబాబు హెచ్చరించారు. పల్నాడును శాంతియుత ప్రాంతంగా మార్చి చూపుతామని తెలిపారు.తెలుగు జాతిని నెంబర్-1గా నిలబెట్టడమే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని సీఎం చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించి తీరుతామనే నమ్మకం నాకుందని చంద్రబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కొత్త విషయాలు నేర్చుకుంటూ పెట్టుబడులు సాధించేందుకే దావోస్ పర్యటన అని చంద్రబాబు తెలియజేశారు.వంశధార నుంచి పెన్నా వరకూ నదుల అనుసంధానం చేసి తీరుతామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. యూనిట్ విద్యుత్ చార్జీ రూ.1.20 తగ్గించే దిశగా కృషి చేస్తున్నామని సీఎం వివరించారు. దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలనే సంకల్పంతోనే ముందుకెళు తున్నామని చంద్రబాబు విన్నవించారు. తెలుగుదేశం పార్టీ పనైపోయిందన్న ప్రతీ ఒక్కరి పని అయిపోయిందని సీఎం వెల్లడించారు.

# దండుకడదాం

**మొదటిపేజీ తరువాయి..**

రాజ్యాంగాన్ని చెర పట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది' అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పేదల హక్కుల పోరాటాల్లో ప్రాణాలు కోల్పోతామే కానీ ఎర్ర జెండా వదలమని ప్రకటించిన కామ్రేడ్లకు రేవంత్ రెడ్డి వందనం చేశారు. రైతులు, రైతు కూలీలు, హరిజనులు, గిరిజనులు కోసం కమ్యూనిస్టులు పోరాడారని.. దున్నే వాడిదే భూమి అని కమ్యూనిస్టులు పిలుపునిస్తే దానిని అమల్లోకి తెచ్చింది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావు అని గుర్తుచేశారు.'రైతులు ధర నిర్ణయించలేనప్పుడు కనీస మద్దతు ధర కోసం కమ్యూనిస్టులు పోరాడారు. 4 వేల అమరవీరుల త్యాగాలతో హైదరాబాద్ రాష్ట్రం నిజాం నుంచి విముక్తి అయింది. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, శేషగిరి రావు వంటి వారెందరో నాడు పోరాడారు' అని రేవంత్ రెడ్డి వివరించారు. 'పేదల ఓటు హక్కు రద్దు చేసేందుకు సర్ తీసుకువచ్చారు. రాజ్యాంగ సభ సమయంలోనూ గోల్వాల్కర్ వారసులు పేదలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు ప్రయత్నించారు' అని మోదీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'మూల వాసులు ఎక్కడ నుంచి ఆధారాలు తెస్తారు. ఓటు హక్కు లేకపోతే రేషన్ కార్డు, ఇల్లు, పింఛన్ పోతుంది. కాంగ్రెస్, కమ్యూనిస్ట్ తేడా లేకుండా మోదీకి వ్యతిరేకంగా దండు కట్టాలి' అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు పేదల కోసం కొట్లాడతారని.. నేటి ఈ ప్రభుత్వంలో మీ శ్రమ ఉందని చెప్పారు. 'నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి వచ్చినా బీజేపీ ఒక్క సీటు లేదు. తులసీ వనంలో గంజాయి మొక్కకు చోటు లేదు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి చోటు లేదు. ఖమ్మం జిల్లాలో బీజేపీకి సర్పంచులు కూడా లేరు' అని రేవంత్ రెడ్డి తెలిపారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఖమ్మంలో సంబరంగా ప్రారంభమైంది. మరో రెండు రోజుల పాటు ఈ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయి.




## మళ్లీ తెరపైకి సీఎం మార్పు ప్రస్తావన

**మొదటిపేజీ తరువాయి..**

రద్దు చేసుకుని దిల్లీకి పయనమయ్యారు. అయితే ఉన్నట్లుండి డీకే దిల్లీ వెళ్లడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. దీంతో కర్ణాటక ముఖ్యమంత్రి మార్పు సంబంధించిన ఊహాగానాలు మళ్లీ తెరపైకి వచ్చాయి. అయితే, దిల్లీలోని కర్ణాటక భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన డీకే శివకుమార్ వీటిని తోసిపుచ్చారు. నాయకత్వ మార్పుపై తాను చర్చించుకోవాలని అనుకోవడంలేదని, అందుకు సంబంధించిన విషయాలు వెల్లడించలేనని చెప్పారు. ఏదైనా శుభవార్త తెలిసినప్పటికీ దాని గురించి మాట్లాడటం తనకు ఇష్టంలేదని చెప్పుకొచ్చారు. అయితే, తాము ప్రజల కోసం పనిచేసే వ్యక్తులమని, ఎప్పటికీ వారి మంచినే కోరుకుంటామని తెలిపారు. మీడియానే హైకమాండ్‌గా మారిపోయిందని ఎద్దేవా చేశారు. మరోవైపు, 'అసోం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డీకే ఏఐసీసీ కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఏపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారానికి కూడా ఆయన నాయకత్వం వహిస్తున్నారు. ఈ ప్రచారానికి జనవరి 22 నుంచి కర్ణాటక అసెంబ్లీ ఐదు రోజుల పాటు ప్రత్యేక సమావేశం ప్రారంభం కానుంది' అని డీకే కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా, జనవరి 16న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీతో డీకే శివకుమార్ భేటీ అయ్యారు. అనంతరం డీకే మీడియాతో మాట్లాడారు. సీఎం మార్పు గురించి రాహుల్ గాంధీతో చర్చించేందుకే వచ్చారా? అంటూ మీడియా ప్రశ్నించగా, ఏఐసీసీతో జరిగిన సమావేశం గురించి తాను బహిర్గతంగా వెల్లడించలేనని, అది బహిరంగంగా చర్చించాల్సిన విషయం కాదని పేర్కొన్నారు. ఇది తనకు, పార్టీ హైకమాండ్‌కు, ముఖ్యమంత్రికి సంబంధించిన వ్యవహారమని అన్నారు. తన పార్టీ పెద్దలను కలిసేందుకే దిల్లీకి వచ్చానని తెలిపారు.ఇటీవల రాహుల్ గాంధీ కర్ణాటకలోని మైసూరులో పర్యటించారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దీంతో సీఎం పీఠం గురించి ఇరువురి మధ్య చర్చ జరిగిందన్న ఊహాగానాలు మరింత బలంగా వినిపించాయి. దీనిపై డీకే వివరణ ఇచ్చారు. తాను కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడిని, రాహుల్ గాంధీ లోక్‌సభలో ప్రతిపక్షనేత అని ప్రొటోకాల్‌లో భాగంగా తాము కలిశామన్నారు. ఎప్పటిలాగే సమర్థంగా పనిచేయాలని రాహుల్ గాంధీ సూచించారని పేర్కొన్నారు. రాజకీయాలు, అధికార పంపిణీ, మంత్రివర్గ విస్తరణ గురించి కాకుండా 'వీబీ జీ రామ్ జీ' పథకంపైనే ప్రస్తావించినట్లు డీకే చెప్పారు. సీఎం మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని డీకే పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967